ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -242 పేజీలు - 12 వెల - 03/- శుక్రవారం12 డిసెంబర్ 2025

# 506 ప్రాజెక్టులకు రూ.9,500 కోట్లు

## పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణ





- అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్ నిర్మాణం
- గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్లకు అనుమతి
- 44 అంశాలపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చ
- క్వాంటం కంప్యూటింగ్‌లో రూ.1421 కోట్ల పెట్టుబడులు
- 3057 మందికి క్వాంటం అప్లికేషన్స్‌లో శిక్షణ
- కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

అమరావతి, **డిసెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణకు సంబంధించి దాదాపు రూ.9,500 కోట్లతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్, గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణానికి మంత్రివర్గం అంగీకారం లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో దాదాపు రెండున్నర గంటల పాటు సాగిన మంత్రివర్గ సమావేశంలో 44 అజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. సమావేశం ముగిసిన తర్వాత కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. మిగతా 2లో...

# చంద్రబాబు పాలనపై మోదీ ప్రశంసలు..

## జగన్ విమర్శలను తిప్పికొట్టాలని ఆదేశం!

- ఏపీ, తెలంగాణ, అండమాన్ బీజేపీ ఎంపీలతో మోదీ భేటీ
- పెట్టుబడులు కూడా ఏపీ వైపు వెలుతుండటం హర్షణీయమని వెల్లడి
- తెలంగాణలో బీజేపీ ప్రతిపక్ష పాత్ర పోషించట్లేదని అసంతృప్తి
- తెలుగు ఎంపీలు జాతీయ అంశాలపై చురుగ్గా ఉండాలని దిశానిర్దేశం



2లో.

# పిన్నెల్లి సోదరులకు 14 రోజుల రిమాండ్

## జంట హత్యల కేసులో లొంగిపోయిన పిన్నెల్లి సోదరులు

- మాచర్ల కోర్టులో హాజరుకావడంతో 14 రోజుల రిమాండ్
- ముందస్తు బెయిల్ పిటిషన్లను తిరస్కరించిన సుప్రీంకోర్టు



అమరావతి, **డిసెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** జంట హత్యల కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డికి మాచర్ల కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వారిద్దరూ గురువారం మాచర్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎదుట లొంగిపోయారు. విచారణ అనంతరం న్యాయమూర్తి వారికి రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మిగతా 2లో...

# ఆందోళనకరంగా అమిత్ షా తీరు


## ఆయన భాష కూడా సరిగా లేదు -విపక్ష నేత రాహుల్ విమర్శలు



న్యూఢిల్లీ, **డిసెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభ సమావేశాల్లో జరిగిన చర్చ సందర్భంగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆందోళనకరంగా ఉన్నారని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీవ్యాఖ్యానించారు. ఆయన భాష కూడా స్పష్టంగా లేదని..అమిత్ షా ప్రసంగాన్ని ఉద్దేశించి అన్నారు.'బుధవారం నాటి సమావేశంలో.. ఓటు చోరీ అంశంపై మీడియా ముందు నేను చేసిన వ్యాఖ్యలను పార్లమెంట్‌లో చర్చకు తీసుకురావాలనిమిగతా 2లో...

# ప్రధాని మోదీకి ట్రంప్ ఫోన్ కాల్...

- ద్వైపాక్షిక సంబంధాలు, అంతర్జాతీయ పరిణామాలపై చర్చ
- వాణిజ్యం, రక్షణ, సాంకేతిక రంగాల్లో సహకారంపై సమీక్ష
- త్వరలో భారత్‌లో పర్యటిస్తానని ఇటీవల వ్యాఖ్యానించిన ట్రంప్



2లో.

# తొలివిడతలో కాంగ్రెస్ హవా

## 90శాతం సర్పంచ్ స్థానాల్లో పాగా -అత్యధిక సీట్లు గెల్చుకున్న కాంగ్రెస్ మద్దతుదారులు


హైదరాబాద్, **డిసెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** స్థానిక ఎన్నికల తొలి విడతలో కాంగ్రెస్ సత్తా చాటింది. అనేక గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాదించారు. దాదాపు 90శాతం స్థానాల్లో విజయ ఢంకా ఎగురేశారు. తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుండగా, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు అద్భుతమైన విజయాన్ని నమోదు చేసి తమ హవాను చాటారు. మొత్తం 4,231 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ జరగ్గా, వెలువడుతున్న తొలి మిగతా 2లో...



# ఆల్ టైమ్ రికార్డ్...

## మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో దూసుకుపోతున్న ధాన్యం కొనుగోళ్లు

- డిసెంబర్ 10న ఏకంగా 1,46,607 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- డిసెంబర్ 11 నాటికి 20,64,673 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- 15 రోజుల్లోనే ఎఫ్ సీఐ కి 1,71,651 మెట్రిక్ టన్నుల కస్టమ్ మిల్డ్ రైస్ సరఫరా



అమరావతి, **డిసెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యం కొనుగోళ్లు రికార్డు స్థాయిలో దూసుకుపోతున్నాయి. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యవేక్షణలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025-26) సేకరణ ప్రక్రియ వేగంగా జరుగుతోంది. మిగతా 2లో...

# సోనియా, రాహుల్, ప్రియాంకా గాంధీలకు కలిసిన రేవంత్ రెడ్డి

- ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి
- గ్లోబల్ సమ్మిట్ విజయంపై వివరించిన రేవంత్
- రాష్ట్ర రాజకీయాలు, ప్రభుత్వ పనితీరుపై అధిష్ఠానానికి వివరణ



న్యూఢిల్లీ, **డిసెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో సమావేశమయ్యారు. ఈ ఉదయం పార్టీ ఎంపీలతో కలిసి ఆయన అధిష్ఠానంతో భేటీ అయ్యారుమిగతా 2లో...

# లోక్‌సభలో ఈ- సిగరెట్ దుమారం

## అనురాగ్ ఠాకూర్ ప్రస్తావన..స్పీకర్ ఆగ్రహం



న్యూఢిల్లీ, **డిసెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** పార్లమెంట్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ ఎంపీ.. సభా పరిసరాల్లోనే ఈ-సిగరెట్ తాగినట్లు బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు. లోక్‌సభలో ఆయన ఈ విషయాన్ని స్పీకర్ ఓం బిర్లా ముందు ప్రస్తావించారు. మిగతా 2లో...

# నేడు విశాఖలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ పర్యటన...

- కాగ్నిజెంట్, సత్వా క్యాంపస్‌లకు భూమి పూజ
- విశాఖలో కాగ్నిజెంట్, సత్వా గ్రూప్ భారీ పెట్టుబడులు
- రెండు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్న సీఎం, మంత్రి లోకేశ్
- మరో 7 ఐటీ క్యాంపస్ లకు కూడా భూమిపూజ చేయనున్న లోకేశ్
- రూ.3000 కోట్లకు పైగా పెట్టుబడులు, 33 వేల ప్రత్యక్ష ఉద్యోగాలు
- ఐటీ హబ్‌గా విశాఖను తీర్చిదిద్దే దిశగా కీలక ముందడుగు



2లో.

# 506 ప్రాజెక్టులకు రూ.9,500 కోట్లు

44 అంశాలపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించి ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారథి తెలిపారు. అమృత్ 2 లో భాగంగా 2026 మార్చి 31 కల్లా పెండింగ్ పనులు ప్రారంభించాలని కేంద్రం స్పష్టం చేసిందని.. అమృత్ 2లో భాగంగా 506 పెండింగ్ ప్రాజెక్టులను రూ.9,613 కోట్ల నిధులతో చేపట్టేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. రూ.163 కోట్లతో అమరావతిలో లోక్ భవన్ నిర్మాణానికి టెండర్లు పిలిచే ప్రతిపాదనలకు ఆమోదం లభించిందన్నారు. ఎల్ 1 బిడ్లను ఆమోదించే బాధ్యతను సీఆర్డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అమరావతిలో ఇ 3 రోడ్డు విస్తరణకు ఎల్ 1 బిడ్ ఆమోదానికి అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీకి బాధ్యతలు అప్పగించామన్నారు. సీడ్ యాక్సిస్ రహదారిని 16వ జాతీయ రహదారికి అనుసంధానించే పనులకు రూ.532కోట్ల మేర టెండర్లు పిలిచేందుకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. కుప్పంలో పాలేరు నదిపై చెక్ డ్యాంల నిర్వహణకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ ముసాయిదా బిల్లుపై కేబినెట్‌లో చర్చించారు. ఎస్ఐపీబీలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రపెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో 26సంస్థల ఏర్పాటుకు సంబంధించి ఆమోదం తెలిపిన దాదాపు రూ.20,444 కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. వీటి ద్వారా 56వేల పైచిలుకు ఉద్యోగాల కల్పన జరుగనుందని మంత్రి పార్థసారథి తెలిపారు.చిత్తూరు జిల్లా కుప్పంలో పలార్ నదిపై చెక్ డ్యాం నిర్మాణానికి రూ.15.96 కోట్ల నిధులను పెంచే ప్రతిపాదనకు ఆమోదం లభించిందన్నారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో 417 టీచర్ పోస్టులను అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సాంఘిక సంక్షేమం విభాగంలో సామాజిక సేవలో అనుభవం ఉన్న వ్యక్తులను ఛైర్మన్లు, మెంబర్లుగా నియమించే ప్రతిపాదనకు కేబినెట్ ఓకే చెప్పిందన్నారు. దేశంలో తొలి క్వాంటం కంప్యూటర్ అమరావతిలో ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా కీలక ప్రతిపాదనకు ఆమోదం తెలిపామని చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్‌లో రూ.1421 కోట్ల రూపాయల పెట్టుబడులకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. 3057 మందికి క్వాంటం అప్లికేషన్స్‌లో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చే

ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం చెప్పిందని అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ విభాగంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన 11 సంస్థల ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని మంత్రి పార్థసారథి తెలిపారు. క్వాంటం కంప్యూటర్లు తయారు చేయడం కోసం ముందుకు వచ్చిన పలు సంస్థల ప్రతిపాదనలకు, అలాగే క్వాంటం కంప్యూటింగ్ లో శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వచ్చిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపామన్నారు. ఇటీవల ఎస్ఐపీబీ సమావేశంలో తీసుకున్న పలు పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 సంస్థలకు సంబంధించి 20267 కోట్ల రూపాయల పెట్టుబడులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచడాన్ని సీఎం చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారన్నారు. విద్యుత్ చార్జీలను రూ. 5.12 నుంచి 4 రూపాయలకు తీసుకురావాలన్నది సీఎం లక్ష్యమని చెప్పారు. దీని కోసం రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం పలు సంస్థల ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించిందన్నారు. కృష్ణపట్నం పోర్టులో 4731 ఎకరాలు మల్టీ ప్రొడక్ట్ సెజ్ ఏర్పాటు కోసం 2010లో ల్యాండ్ కొనుక్కున్నారని.. అక్టోబర్ 2019లో గత ప్రభుత్వం ఈ భూ కేటాయింపులను రద్దు చేసిందన్నారు. దీన్ని కోర్టు కొట్టి వేయడం వల్ల ప్రాజెక్టు పదేళ్లు ఆలస్యమైనందున పెనాల్టీని రద్దు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. 3 ఏళ్లలో తొలిదశ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభిం చాలని సమయం ఇస్తూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మహిళల ప్రపంచ కప్ గెలుపులో విశేష ప్రతిభ చూపిన రాష్ట్ర క్రీడాకారిణి శ్రీ చరణికి ప్రోత్సాహకం ఇవ్వాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామన్నారు. శ్రీ చరణికి రూ.2.5 కోట్ల నగదు, విశాఖపట్నంలో 500 గజాలు ఇంటి స్థలం ఇవ్వాలని నిర్ణయించినట్లు పార్థసారథి చెప్పారు. గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని చెప్పారు. పీఎం సూర్యఘర్ కింద ఇంటిపై సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకునే బీసీలకు అదనంగా సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. కేంద్రం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల అదనపు సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగం కలిన బీసీ వినియోగదారులకు రూ.20 వేల సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. రూ.5445 కోట్ల అంచనా బడ్జెట్‌తో పీఎం సూర్యఘర్ ప్రాజెక్టును రాష్ట్రంలో అమలు చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు. ఊష్ట్రంలో రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్ విషయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు సీఎం తెలిపారన్నారు. ఏడాది కాలంలోనే రెవెన్యూ సమస్యలన్నింటినీ పూర్తిగా పరిష్కరించాలని రెవెన్యూ విభాగాన్ని సీఎం ఆదేశించారని తెలిపారు. 22 ఏ, మ్యుటేషన్, రీ సర్వే సమస్యలన్నింటినీ పూర్తిగా పరిష్కరించాలని.. ఆపై రెవెన్యూ రికార్డులన్నింటినీ బ్లాక్ చైన్ టెక్నాలజీ , క్లౌడ్‌లో సేవ్ చేయాలని సీఎం సూచించినట్లు తెలిపారు. తద్వారా రెవెన్యూ రికార్డులు ట్యాంపరింగ్ కాకుండా శాశ్వత పరిష్కారం కల్పించాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

# ప్రధాని మోదీకి ట్రంప్ ఫోన్ కాల్...

**ద్వైపాక్షిక సంబంధాలు, అంతర్జాతీయ పరిణామాలపై చర్చ**

**వాణిజ్యం, రక్షణ, సాంకేతిక రంగాల్లో సహకారంపై సమీక్ష**

**త్వరలో భారత్‌లో పర్యటిస్తానని ఇటీవల వ్యాఖ్యానించిన ట్రంప్**

న్యూఢిల్లీ, **డిసెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):**
భారత్, అమెరికా మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతున్నాయనడానికి సూచికగా, ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య గురువారం టెలిఫోన్ సంభాషణ జరిగింది. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ద్వైపాక్షిక సంబంధాల పురోగతితో పాటు పలు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై విస్తృతంగా చర్చించుకున్నారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను కొనసాగించాల్సిన ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు.
ఈ సంభాషణ అనంతరం ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, "అధ్యక్షుడు ట్రంప్‌తో చాలా ఆత్మీయంగా, ఫలవంతంగా సంభాషణ జరిగింది. ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించాం. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై చర్చించాం. ప్రపంచ శాంతి, సుస్థిరత, శ్రేయస్సు కోసం భారత్, అమెరికా కలిసికట్టుగా పనిచేయడం కొనసాగిస్తాయి" అని పేర్కొన్నారు.
'భారత్-అమెరికా సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యం'లో పురోగతిని నేతలిద్దరూ సమీక్షించారు. అన్ని రంగాల్లో ద్వైపాక్షిక సహకారం నిలకడగా బలపడుతుండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా 'ఇండియా%-%యూఎస్ కాంపాక్ట్' (%జూవీూాజు%) అమలులో భాగంగా కీలకమైన సాంకేతికతలు, ఇంధనం, రక్షణ, భద్రత వంటి ప్రాధాన్యతా రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించుకోవడంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఉమ్మడి సవాళ్లను ఎదుర్కోవడానికి, ఉమ్మడి ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లడానికి కలిసి పనిచేయాలని ఇరువురు నేతలు అంగీకరించారు.
ఇదిలా ఉండగా, గత నెలలో ట్రంప్ ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపించారు. మోదీని "గొప్ప వ్యక్తి", "నా స్నేహితుడు" అని అభివర్ణిస్తూ, త్వరలోనే భారత్‌లో పర్యటించాలనే యోచనలో ఉన్నట్లు తెలిపారు. నవంబర్ 6న వైట్‌హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "మోదీ నా స్నేహితుడు, మేం మాట్లాడుకుంటాం. నన్ను అక్కడికి రమ్మని కోరుతున్నారు. నేను వెళతాను" అని అన్నారు. 2020లో తన భారత పర్యటన అద్భుతంగా జరిగిందని కూడా ఆయన గుర్తుచేసుకున్నారు.
భారత్‌తో వాణిజ్య చర్చలు చాలా సానుకూలంగా సాగుతున్నాయని ట్రంప్ వెల్లడించారు. ఈ వ్యాఖ్యలకు బలం చేకూరుస్తూ, వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ కూడా ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ పట్ల ట్రంప్‌కు గొప్ప గౌరవం ఉందని, ఇరువురు నేతలు తరచుగా మాట్లాడుకుంటారని ఆమె తెలిపారు. వాణిజ్య అంశంపై భారత ప్రతినిధులతో తమ బృందం ఉన్నతస్థాయిలో చర్చలు జరుపుతోందని స్పష్టం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా జరిగిన ఫోన్ సంభాషణ రెండు దేశాల మధ్య వ్యూహాత్మక బంధాన్ని మరింత పటిష్ఠం చేసే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నారు.

# నేడు విశాఖలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ పర్యటన...

**కాగ్నిజెంట్, సత్వా క్యాంపస్‌లకు భూమి పూజ**

అమరావతి, **డిసెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత విశాఖపట్నం ఐటీ రంగంలో భారీ పెట్టుబడులను ఆకర్షిస్తోంది. నగరాభివృద్ధిలో కీలక మైలురాళ్లుగా నిలిచే రెండు భారీ ప్రాజెక్టులకు రేపు (డిసెంబరు 12) శ్రీకారం చుట్టనున్నారు. అంతర్జాతీయ ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్‌తో పాటు, ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ సత్వా గ్రూప్ తమ క్యాంపస్‌ల నిర్మాణానికి భూమి పూజ చేయనున్నాయి. ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా విశాఖలో రూ.3,000 కోట్లకు పైగా పెట్టుబడులు రానుండగా, ప్రత్యక్షంగా 33 వేలకు పైగా ఉద్యోగాలు లభించనున్నాయి.
విశాఖ కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో 21.31 ఎకరాల్లో నిర్మించనున్న కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేస్తారు. ఈ సంస్థ రూ.1,583 కోట్ల పెట్టుబడితో మూడు దశల్లో ఈ క్యాంపస్‌ను నిర్మించనుంది. దీని ద్వారా 8 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయి. 2033 నాటికి నిర్మాణం పూర్తి కానుండగా, మొదటి దశను 2029 నాటికి పూర్తి చేసి 3 వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో, రుషికొండలోని మహతి ఫిన్ టెక్ భవనంలో వెయ్యి సీటింగ్ సామర్థ్యంతో ఏర్పాటు చేసిన కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయాన్ని ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రారంభిస్తారు. ఈ కేంద్రం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి ఆధునిక టెక్నాలజీలపై దృష్టి సారిస్తుంది.
మరోవైపు, దేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ సత్వా గ్రూప్ విశాఖ మధురవాడలోని హిల్-4లో నిర్మించనున్న 'సత్వా వాంటేజ్ వైజాగ్ క్యాంపస్'కు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేయనున్నారు. రూ.1,500 కోట్ల పెట్టుబడితో 30 ఎకరాల్లో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నారు. దీని ద్వారా ప్రత్యక్షంగా 25 వేల మందికి, పరోక్షంగా 40 వేల నుంచి 50 వేల మందికి ఉపాధి లభిస్తుందని అంచనా. ఈ క్యాంపస్‌లో కేవలం ఐటీ కార్యాలయాలే కాకుండా, అంతర్జాతీయ ప్రమాణాలతో నివాసాలు, రిటైల్, హాస్పిటాలిటీ సదుపాయాలను కూడా ఏర్పాటు చేయనున్నారు.
బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లో భారీ ప్రాజెక్టులు నిర్మించిన సత్వా గ్రూప్, విశాఖలో రాబోయే ఐదేళ్లలో 4 మిలియన్ చదరపు అడుగుల ఐటీ ఆఫీస్ స్పేస్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. కాగ్నిజెంట్, సత్వా గ్రూప్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల రాకతో విశాఖపట్నం త్వరలోనే గ్లోబల్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా మారనుందనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# తొలివిడతలో కాంగ్రెస్ హవా

ఫలితాల్లో కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇదిలా ఉండగా.. గురువారం సాయంత్రం సమయానికి వెలువడిన ఫలితాలు ఇలా ఉన్నాయి... కాంగ్రెస్: 1733, బీఆర్ఎస్ 721, బీజేపీ 133 ఇతరులు 311 స్థానాల్లో గెలుపొందారు.90 శాతం స్థానాల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు విజయం సాధించారు. కాంగ్రెస్ నాయకులు దీనిని ప్రజాపాలనకు ప్రజలు ఇచ్చిన ఆమోదంగా అభివర్ణించారు. పంచాయతీ ఎన్నికలలో భాగంగా తొలి విడత పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. తొలి విడతలో 3,834 సర్పంచ్, 27,628 వార్డ్ మెంబర్ స్థానాలకు పోలింగ్ జరిగింది. సాధారణ ఎన్నికలతో పోల్చితే సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్ల నుంచి భారీ స్పందన వచ్చింది. ఒక్కో జిల్లాల్లో రికార్డు స్థాయిలో పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ జరిగిన స్థానాలతో పాటు, ఎన్నికలు ఏకగ్రీవమైన ప్రాంతాల్లోనూ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులదే పైచేయిగా ఉంది. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏకగ్రీవమైన 45 సర్పంచ్ స్థానాల్లో కాంగ్రెస్ ఏకంగా 32 స్థానాలను దక్కించుకుంది. నల్గొండ జిల్లాలో 17, సూర్యాపేట జిల్లాలో 5, యాదాద్రి జిల్లాలో 10 ఏకగ్రీవ స్థానాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు విజయ దంకా మోగించారు. మొదటి విడతలో 3,834 గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరగ్గా, కౌంటింగ్ పక్రియ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైంది. బ్యాలెట్ పత్రాల లెక్కింపు మ్యాన్యువల్‌గా జరుగుతున్నందున, మేజర్ గ్రామ పంచాయతీల్లో ఫలితాలు వెల్లడికావడానికి కొంత ఆలస్యం అవుతోంది. ఎంత ఆలస్యమైనా ఈరోజే ఉప సర్పంచ్ ఎన్నికను కూడా పూర్తి చేయాలని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. ఈ ఎన్నికల్లో దాదాపు 79.15శాతం పోలింగ్ నమోదైంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవాలు నిర్వహించకుండా పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ దాదాపు ప్రశాంతంగా ముగిసింది.. క్యూ లైన్ లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు అధికారులు.. పోలింగ్ కేంద్రం ఆవరణలో మధ్యాహ్నం 1 గంటలోపు ఉన్న వారికి టోకెన్లు జారీ చేసి ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించారు. పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బ్యాక్స్ లను సీల్ చేశారు.. మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ పక్రియ ప్రారంభం అయ్యింది. మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కింపు చేపట్టారు.. సర్పంచ్, వార్డు మెంబర్ల బ్యాలెట్ పత్రాలు వేరు చేసి, కట్టలు కట్టే పక్రియ కొనసాగించారు.. అత్యధికంగా యాదాద్రి జిల్లాలో 87.93 శాతం పోలింగ్. మెదక్ జిల్లాలో 86 శాతం పోలింగ్ నమోదు. వరంగల్ జిల్లాలో 81.2 శాతం పోలింగ్ నమోదు. ములుగు జిల్లాలో 73.57 శాతం, హన్మకొండలో 75.6 శాతం, జనగాంలో 71.96 శాతం పోలింగ్ నమోదు. సూర్యాపేట జిల్లాలో 87.77 శాతం పోలింగ్ నమోదు. నల్గొండ జిల్లాలో 81.63 శాతం పోలింగ్ నమోదు. నిర్మల్ జిల్లాలో 79.81 శాతం పోలింగ్ నమోదు. ఆదిలాబాద్‌లో 69.10 శాతం పోలింగ్ నమోదు అయ్యింది.

# ఆందోళనకరంగా అమిత్ షా తీరు

అమిత్ షాకు సవాల్ విసిరాను. ఆ సమయంలో ఆయన ఆందోళనకరంగా కనిపించారు. భాష కూడా సరిగ్గా లేదు. చేతులు వణుకుతూ కనిపించాయి. ఏ ప్రశ్నకూ నేరుగా సమాధానం చెప్పలేకపోయారు. ఎలాంటి ఆధారాలూ చూపడం లేదు. మానసికంగా ఒత్తిడికి లోనయ్యారు. మీరూ ఆ విషయాన్ని గమనించే ఉంటారు' అని అమిత్ షానుద్దేశించి రాహుల్ అన్నారు.
అయితే.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ వర్గాలు స్పందిస్తూ.. నిన్న చర్చలు జరిగే సమయానికి అమిత్ షా అనారోగ్యానికి గురయ్యారని తెలిపాయి. లోక్ సభలో ప్రసంగించేందుకు లేచి నిల్చున్నప్పుడు ఆయన 102 డిగ్రీల జ్వరంతో ఇబ్బంది పడ్డారని చెప్పాయి. సమావేశం ప్రారంభానికి ముందే ఆయన్ను వైద్యులు పరీక్షించి మందులు ఇచ్చారని పేర్కొన్నాయి. కాగా, ఈ చర్చ సందర్భంగా.. అమిత్ షా సుమారు 90 నిమిషాల పాటు మాట్లాడారు. ఓటు చోరీ అంశంపై రాహుల్ చేస్తున్న ఆరోపణల్ని కొట్టిపారేశారాయన. కాంగ్రెస్ పార్టీయే ఓటు చోరీకి పాల్పడిందని, నాయకత్వ లోపమే ఆ పార్టీ ఎన్నికల్లో పరాజయం చెందడానికి కారణమని షా విమర్శించారు.

# ఆల్ టైమ్ రికార్డ్...

కేవలం ఒక్కరోజే, అంటే డిసెంబర్ 10న, ఏకంగా 1,46,607 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి పౌరసరఫరాల శాఖ ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది.డిసెంబర్ 11 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 3,24,296 మంది రైతుల నుంచి మొత్తం 20,64,673 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇందుకు గాను రైతులకు ఇప్పటివరకు రూ.4,609.89 కోట్లను చెల్లించినట్లు అధికారులు తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రారంభమైన కేవలం 15 రోజుల్లోనే ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కు 1,71,651 మెట్రిక్ టన్నుల కస్టమ్ మిల్డ్ రైస్ బియ్యాన్ని పంపడం ఒక చారిత్రక రికార్డుగా పౌరసరఫరాల శాఖ పేర్కొంది.ఇటీవల కురిసిన వర్షాలు, దిత్వా తుపాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టింది. ముఖ్యంగా కృష్ణా జిల్లాలోని 106 రైస్ మిల్లులకు ఇతర జిల్లాల నుంచి ధాన్యం తరలించేందుకు ప్రత్యేక అనుమతులు జారీ చేసింది. కొనుగోలు, రవాణా ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 32,000 లారీలు, ట్రాక్టర్లు, ప్రత్యేక రైళ్లను వినియోగిస్తున్నారు.రైతులకు అండగా నిలవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పారదర్శక విధానాలతో కొనుగోళ్లు జరుపుతోందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మిల్లర్లపై కఠిన నిఘా ఉంచి, రోజువారీ సమీక్షలతో ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని, రైతులకు సకాలంలో చెల్లింపులు అందేలా చూస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

# చంద్రబాబు పాలనపై మోదీ ప్రశంసలు..

**ఏపీ, తెలంగాణ, అండమాన్ బీజేపీ ఎంపీలతో మోదీ భేటీ**

న్యూఢిల్లీ, **డిసెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ముందుకు సాగడం శుభపరిణామమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రంలో పరిపాలనపై తనకు మంచి ఫీడ్‌బ్యాక్ వచ్చిందని, పెట్టుబడులు కూడా ఏపీ వైపు వెళుతుండటం హర్షణీయమని, అది అభివృద్ధికి సూచిక అని ప్రశంసించారు. ఈరోజు ఢిల్లీలో ఏపీ, తెలంగాణ, అండమాన్ రాష్ట్రాలకు చెందిన బీజేపీ ఎంపీలతో ప్రధాని అల్పాహార విందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు అరగంట పాటు ఆయన ఎంపీలతో మాట్లాడారు.
ఈ సమావేశంలో ఏపీ బీజేపీ ఎంపీలకు మోదీ కీలక సూచన చేశారు. వైసీపీ అధినేత జగన్, ఆయన పార్టీ సోషల్ మీడియాలో చేస్తున్న విమర్శలను బీజేపీ కూడా అంతే దీటుగా తిప్పికొట్టాలని ప్రధాని ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ఏపీలో సానుకూల వాతావరణం ఉందని, దానిని కాపాడుకోవాలని సూచించారు.
అదే సమయంలో, తెలంగాణ బీజేపీ ఎంపీల పనితీరుపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. రాష్ట్రంలో పార్టీ ప్రతిపక్ష పాత్రను కూడా సమర్థంగా పోషించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "మంచి టీమ్‌ని ఏర్పాటు చేసుకుని ప్రభుత్వాన్ని ఎదుర్కోవడానికి సమస్యేంటి? పార్టీ గ్రాఫ్ పెంచుకోవడానికి మంచి అవకాశం ఉన్నా ఎందుకు విఫలమవుతున్నారు?" అని ఆయన ప్రశ్నించినట్లు తెలిసింది. తెలుగు రాష్ట్రాల ఎంపీలు జాతీయ అంశాలపై చురుగ్గా స్పందించాలని, దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకోవాలని మోదీ సూచించారు.

# పిన్నెల్లి సోదరులకు 14 రోజుల రిమాండ్

నిందితులను నెల్లూరు జిల్లా జైలుకు తరలించనున్నారు.ఈ ఏడాది మే 24న మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలో టీడీపీ నేతలు జవ్విశెట్టి వెంకటేశ్వరరావు, జవ్విశెట్టి కోటేశ్వరరావు హత్యకు గురయ్యారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసులో పోలీసులు పిన్నెల్లి సోదరులను ఏ6, ఏ7 నిందితులుగా చేర్చారు.అరెస్టు నుంచి తప్పించుకునేందుకు పిన్నెల్లి సోదరులు తొలుత హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించగా పిటిషన్ తిరస్కరణకు గురైంది. దీంతో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అక్కడ కూడా వారికి చుక్కెదురైంది. వారి పిటిషన్‌ను కొట్టివేసిన సర్వోన్నత న్యాయస్థానం, రెండు వారాల్లోగా సంబంధిత కోర్టులో లొంగిపోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ గడువు ముగుస్తుండటంతో వారు గురువారం మాచర్ల కోర్టులో లొంగిపోయారు.

# సోనియా, రాహుల్, ప్రియాంకా గాంధీలకు కలిసిన రేవంత్ రెడ్డి

. ఈ సందర్భంగా తెలంగాణలోని తాజా రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలు వంటి కీలక అంశాలపై చర్చించినట్లు సమాచారం.
రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను, ప్రభుత్వ పాలన తీరును రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పెద్దలకు వివరించారు. ముఖ్యంగా, ఇటీవల హైదరాబాద్ వేదికగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' ఘన విజయం సాధించిన విషయాన్ని సోనియా గాంధీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.ఈ నెల 8, 9 తేదీల్లో జరిగిన ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తరలివచ్చాయని ఆయన తెలిపారు. కేవలం రెండు రోజుల్లోనే వివిధ రంగాల్లో కలిపి రూ. 5.75 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించగలిగామని రేవంత్ రెడ్డి అధిష్ఠానానికి వివరించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. రాష్ట్ర అభివృద్ధికి ఈ పెట్టుబడులు ఎలా దోహదపడతాయో ఆయన వివరించినట్లు తెలుస్తోంది.

# లోక్‌సభలో ఈ- సిగరెట్ దుమారం




అయితే ఆ ఈ-సిగరేట్ తాగిన వ్యక్తిపై చర్యలు తీసుకోనున్నట్లు స్పీకర్ బిర్లా పేర్కొన్నారు. ఇలా ఎవరు చేసినా సహించేది లేదన్నారు. ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రశ్నోత్తరాల సమయంలో సప్లిమెంటరీ అడిగిన సమయంలో బీజేపీ ఎంపీ ఆ విషయాన్ని గుర్తు చేశారు. సభలో ఈ-సిగరెట్లకు అనుమతి ఉందా అని ఎంపీ అనురాగ్.. స్పీకర్ బిర్లాను అడిగారు. లేదు అని ఆయన సమాధానం ఇచ్చారు. అయితే గత కొన్ని రోజుల నుంచి టీఎంసీ ఎంపీ సభలో ఈ-సిగరేట్ తాగుతున్నట్లు ఎంపీ ఠాకూర్ ఆరోపించారు. ఆ ప్రతిపక్ష ఎంపీపై చర్యలు తీసుకోవాలని అనేకమంది బీజేపీ సభ్యులు డిమాండ్ చేశారు. భారీగా నినాదాలు రావడంతో.. సభ్యుల్ని స్పీకర్ బిర్లా శాంతపరిచారు. హుందాగా వ్యవహరించాలన్నారు.ఒకవేళ ఏదైనా లిఖితపూర్వక ఫిర్యాదు నమోదు చేస్తే, అప్పుగు ఆ ఎంపీపై చర్యలు తీసుకుంటానన్నారు. కొన్నేళ్ల క్రితమే ఇండియాలో ఈ-సిగరేట్లను నిషేధించారు. అయితే సోషల్ మీడియా పుకార్ల ప్రకారం.. టీఎంసీ ఎంపి మహువా మైత్రి.. పార్లమెంట్‌లో ఈ-సిగరేట్లు తాగుతున్నట్లు తెలిసింది.

ప్రజా రిపబ్లిక్

శుక్రవారం12 డిసెంబర్ 2025

# నీళ్లు చారు... ఉడకని అన్నం

## విద్యార్థులను పట్టించుకునేది ఎవరు







**ఎమ్మిగనూరు, డిసెంబర్, 11,(రిపబ్లిక్ న్యూస్ ):** మంత్రాలయం మండలంలోని చిలకల డోన గ్రామం ఎస్సీ కాలనీ స్కూల్లో విద్యార్థులకు నీళ్లు చారు ఉడకని అన్నం వడ్డించారని విద్యార్థుల ఆవేదన చెందుతున్నారు. గురువారం ఈ సందర్బంగా స్కూల్లో మధ్యాహ్నం భోజనం నాసిరకంగా ఉందని విద్యార్థులు చేసేదేం లేక సైలెంట్ గా లాగిస్తున్నారు. గురువారం మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా వెజిటేబుల్ రైస్, గుడ్డు కర్రీ పెట్టాల్సింది కానీ ఉడకని అన్నం నీళ్లు చారు విద్యార్థులకు వడ్డించారు. ఈ స్కూల్లో దాదాపుగా ఒకటవ తరగతి నుండి 5వ తరగతి దాకా 143మంది విద్యార్థులు ఉన్నారు. అక్కడున్న స్థానికులు తెలుపుగా విద్యార్థులకు మెనూప్రాకారం వడ్డించాలని లేనియెడల స్కూల్ హెచ్ఎం పై చర్యలు తీసుకోవాలంటున్నారు. పేర్కొన్నారు. అలాగే అదే గ్రామం లో హైస్కూల్లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి దాకా332 మంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులకు దాదాపుగా 20 మంది వెజిటేబుల్ రైస్ మాత్రమే వడ్డించారు, ఎగ్ కర్రీ అయిపోయిందని వెనక్కి పంపించారు. చేసేదేమీ లేక విద్యార్థులు వట్టి వెజిటేబుల్ రైస్ తినలేక అక్కడున్న బకెట్లోకి వేసేశారు. ఇంత జరుగుతున్న హెడ్మాస్టర్లు పట్టించుకోవడంలేదని విద్యార్థులు వాపోతున్నారు విద్యార్థులతో చేలగాటమాడుతున్న హెచ్ఎంలపై చర్యలు తీసుకోవాలంటూ స్థానిక ప్రజలు వాపోతున్నారు.

# ఆదోని పట్టణ పోలీస్ స్టేషన్‌కు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ వార్షిక తనిఖీ

**పెండింగ్ కేసుల పురోగతి పరిశీలన డ్రంకెన్ డ్రైవింగ్, సైబర్ నేరాలపై కఠిన చర్యలకు ఆదేశాలు**




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 11)**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గురువారం ఆదోని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నమోదైన కేసుల రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని, నిందితుల అరెస్టుల వివరాలను, దర్యాప్తు గమనాన్ని ఎస్పీ క్షుణ్ణంగా ఆరా తీశారు. పోలీసు అధికారులకు సూచనలు చేస్తూ, డ్రంకెన్ డ్రైవింగ్, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక దృష్టితో తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ప్రాపర్టీ కేసుల చేధనపై దృష్టి పెట్టి, రికవరీలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజల్లో నమ్మకాన్ని పెంచే విధంగా విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని ఎస్పీ పేర్కొన్నారు. స్టేషన్‌ను ఆశ్రయించే బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాలు మరియు మహిళల చట్టాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీసు సిబ్బంది సంక్షేమంపై కూడా ఎస్పీ ఆరా తీసి, వారి సమస్యలను పరిష్కరించడానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదోని డీఎస్పీ హేమలత, డిసీఆర్‌బీ సీఐ గుణశేఖర్ బాబు, సీఐ శ్రీరామ్, ఎస్సై సమీర్ బాషా తదితరులు పాల్గొన్నారు.






# రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి




**ఎమ్మిగనూరు, డిసెంబర్, 11,(రిపబ్లిక్ న్యూస్)**

పట్టణంలో ఐఎఫ్టియు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం కార్యకర్తలు సమావేశం జరిగినది. ఈ సమావేశానికి సంసోన్ కే జయన్న అధ్యక్షన జరిగినది ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి బి ఏసేపు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతుల పట్ల వారి కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఏర్పడినవి వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది రైతాంగ ఆత్మహత్యలు పరంపరంగా కొనసాగుతుంది రైతులు పండించిన అన్ని రకాల పంటలు మొక్కజొన్న పత్తి వరి వేరుశనగ ఉల్లి పంట అరటి అన్ని పంటలకు మద్దతు ధర కల్పిస్తామని చెప్పి రైతులకి అన్యాయం చేశారు ఉల్లి పంట రైతులకు హెక్టరుకు 50 వేలు ఇస్తామని చెప్పి భూమిలేని భూమిలేని ప్రతి కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేలు నేక వాగ్దానాలు చేశారు వీటిలో ఏ ఒక్కటి అమలు చేయలేదు కావున రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో రైతులు కూలీలు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో సెద్రాకు లాజరు బోసు బాబు లక్ష్మన్న వీరప్ప ఉమాపతి వీరన్న ఐ ఎఫ్ టు నాయకులు కె అనీఫ్ కృష్ణమూర్తి చిన్న కిష్టన్న పిడిఎస్ రవి తదితరులు తదితరులు పాల్గొన్నారు

# కర్నూలులో ఇద్దరిపై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు

**క్రమంగా నేరాలకు పాల్పడుతున్న వడ్డే అంజి -పఠాన్ ఇమ్రాన్ ఖాన్‌లపై కలెక్టర్ డా. ఏ. సిరి కఠిన చర్య**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 11)**

జిల్లాలో శాంతిభద్రతలను భంగం కలిగిస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఇద్దరు శృతి మించిన నేరస్తులపై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కర్నూలు జిల్లా కలెక్టర్ డా. %ూ%. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ నివేదనల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని షరీన్ నగర్‌కు చెందిన వడ్డే రామాంజనేయులు ఏ వడ్డే అంజి (రౌడీషీట్ నం. 1)పై జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో 17 కి పైగా క్రిమినల్ కేసులు ఉన్నాయి. వీటిలో హత్యలు, దోపిడీలు, ఎస్సీ%-%ఎస్టీ వర్గాలపై దాడులు, జులుం కేసులు, హత్యాయత్నం వంటి ఘోర కేసులు కూడా ఉన్నాయి. అలాగే సస్పెక్ట్ షీటర్ 216 పఠాన్ ఇమ్రాన్ ఖాన్ కూడా 19 క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. పలుమార్లు రిమాండ్‌కు వెళ్లినా, 2022లో పీడీ యాక్ట్ కింద కడప సెంట్రల్ జైలులో నిర్బంధించబడినా, వీరి



నేరప్రవర్తనలో ఎటువంటి మార్పు రాకపోవడంతో అధికారులు కఠిన చర్యలకు దిగారు. వారి క్రిమినల్ రికార్డు, ఇటీవల కార్యకలాపాలను నిశితంగా పరిశీలించిన అనంతరం ఇద్దరిపై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరిస్తూ "జిల్లాలో రౌడీయిజం, భయభ్రాంతులకు



గురిచేసే ప్రవర్తన ఏదైనా జరిగినా కఠిన చర్యలు తీసుకుంటాం. అవసరమైతే పిడి యాక్ట్ కింద జైలుకూ తరలిస్తాం. ప్రజలు ప్రశాంతంగా, చట్టపరంగా జీవించాలని కోరుతున్నాం" అని స్పష్టం చేశారు. ఇక ఇదే తరహా నేరపూరిత నడవడిక కలిగిన మరికొంత మందిపై కూడా బహిష్కరణ చర్యలు పరిశీలనలో ఉన్నట్లు ఎస్పీ తెలిపారు.

# హలో యువత మేలుకో వాల్ పోస్టర్లు విడుదల

## -డీఎస్పీ భార్గవి




**ఎమ్మిగనూరు, డిసెంబర్, 11,(రిపబ్లిక్ న్యూస్) :** హలో యువత మేలుకో చెడు వ్యసనాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో అనే నినాదంతో యువతకు మత్తు పదార్థాల పైన అవగాహన కల్పించేందుకు ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ముద్రించిన వాల్ పోస్టర్లను ఎమ్మిగనూరు డీఎస్పీ ఎం ఎన్ భార్గవి ,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు. సహాయ కార్యదర్శి పీ రాజీవ్,ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు చిన్న.సంతోష్. వెంకట్. విష్ణు. వాలి పాల్గొన్నారు

# ఆదోనిలో రక్షక్ ఫ్యూయల్ పెట్రోల్ పంప్ స్టేషన్ ప్రారంభం

**నాణ్యమైన ఇంధనం -పోలీస్ సంక్షేమానికి ఆదాయం- డిఐజి కోయ ప్రవీణ్ ఐపిఎస్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా ప్రారంభం**







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 11)** ఆదోని రెండవ పట్టణ పోలీసు స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన రక్షక్ ఫ్యూయల్ పెట్రోల్ పంప్ స్టేషన్‌ను గురువారం కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ఐపిఎస్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన డిఐజి కోయ ప్రవీణ్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్థాపించిన హెచ్‌పిసిఎల్ ఆయిల్ పంప్ స్టేషన్ ద్వారా ప్రజలకు కల్తీరహిత, నాణ్యమైన పెట్రోల్ అందించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవలను అందించడానికి ఈ స్టేషన్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. "ఈ పెట్రోల్ బంక్ ద్వారా వచ్చే ఆదాయాన్ని పూర్తిగా పోలీస్ సంక్షేమ నిధికి వినియోగిస్తాము" అని తెలిపారు. 2011 నుండి పోలీసు శాఖ హెచ్పిసిఎల్ మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసిన ఆయన ఉమ్మడి రాష్ట్రంలో మొదటి పెట్రోల్ పంప్ డీజీపీ కార్యాలయం ఉన్న 6వ పటాళంలో ఏర్పాటైందని చెప్పారు. అనంతరం కాకినాడ, విజయనగరం, విశాఖపట్నం తదితర ప్రాంతాలలో కూడా ఇలాంటి సంయుక్త పెట్రోల్ పంపులు ఏర్పాటు చేశారని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్నారు ఎఆర్ అదనపు ఎస్పీ కృష్ణమోహన్, రాయలసీమ హెచ్పిసిఎల్ రీజియన్ రీజనల్ మేనేజర్ మన్మథరావు, ఆదోని డిఎస్పీ హేమలత, పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య, ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి, ఆదోని రెండవ పట్టణ సిఐ రాజశేఖర్ రెడ్డి, సిఐలు రామలింగమయ్య, నల్లప్ప, గౌస్, శ్రీరామ్, ఆర్ఎస్సై ప్రదీప్ కుమార్ తదితరులు. పెద్ద ఎత్తున పోలీసులు పాల్గొన్నారు.

# గుత్తి కోటను సందర్శించిన షాంభాజీ నగర్ హిమ్మత్ నిర్వే

**గుత్తి డిసెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**



అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని గుత్తి కోటను మరాఠ యోధుడు గుత్తి కోట గుత్తి కోటను సందర్శించిన సైనికాదక్షుడు మురారి రావు అభిమాని మహారాష్ట్ర షాంభాజీ నగర్ వాస్తవ్యులు హిమ్మత్ నిర్వే ఈ రోజు గుత్తి కోటను సందర్శించారు. వారిని గుత్తి సంరక్షణ సమితి సభ్యుల బృందం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్బంగా హిమ్మత్ నిర్వే మాట్లాడుతూ మరాఠ యోధుడు మురారి మాకు స్ఫూర్తి దాయకం అని వారి అద్భుతమైన పోరాట పటిమ, వారికి ప్రజల పట్ల ఉన్న ప్రేమ, పాలనలో కన్న బిడ్డల ఎక్కువగా ప్రేమించడం వంటి యేన్నో సుగుణాల కలిగిన దీరుడు, అటువంటి మహావీరుడు గుత్తి కోట లో దాదాపు 8 సంవత్సరాలు ఇక్కడ కుటుంబ సభ్యులతో గడిపిన కాలం ఎలా ఉండే వారు అని దాదాపుగా 500 కిలోమీటర్ల నుండి కోట చూడడానికి వచ్చామని తెలిపారు. తాను షాంభాజి నగర్ లో ఆడిటర్ గా పనిచేస్తున్నాని మా మరాఠ యోధులు శివాజీ, షాంభాజి, మురారి రావు మాకు హీరోలని తెలిపారు. ఈ సందర్బంగా శత్రుదుర్భేధ్య మైన గుత్తి కోట అద్భుతం అని కితాబిచ్చారు. మరల తమ కుటుంబ సభ్యులతో సందర్శిస్తామని తెలిపారు. ఈ సందర్బంగా సమితి అధ్యక్షులు విజయభాస్కర్ హిమ్మత్ నిర్వే గారిని ఘనంగా సత్కారించి పిరంగి నమూనా, గుత్తి కోట మేమంటో బహుకరించడం జరిగింది. ఈ సందర్బంగా గైడ్ రమేష్ గుత్తి చరిత్ర, కోట ప్రాసస్త్యాన్ని వివరించారు. కార్యక్రమం లో సమితి సోషల్ మీడియా కన్వీనర్ శివ, పురావస్తు సిబ్బంది అంజినేయులు పాల్గొన్నారు.

# డి ఐ జి ని మర్యాదపూర్వకంగా కలిసిన వైకుంఠం దంపతులు

**చిప్పగిరి, డిసెంబర్ ,11,( రిపబ్లిక్ న్యూస్)**

ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, వైకుంఠ ప్రసాద్, వైకుంఠం దినేష్, ఆలూరు కు విచ్చేసిన కర్నూల్ డి ఐ జి డాక్టర్ కోయ ప్రవీణ్ ను మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు, వైకుంఠం దంపతులు పుష్పగుచ్ఛం, శాలువా తో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో డిఎస్పి వెంకటరామయ్య, చిప్పగిరి కేడీసీసీ చైర్మన్ కొండ



రామాంజనేయులు, మండల కన్వీనర్ కొండ పురుషోత్తం, సాగునీటి అధ్యక్షుడు నగరడోన కిష్టప్ప , రామదుర్గం సీనియర్ నాయకుడు తిమ్మయ్య, యువ



నాయకుడు సోమశేఖర్ నాయుడు, బెల్డోనా టిడిపి నాయకుడు సీనా, రామదుర్గము సాగునీటి ప్రెసిడెంట్ రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి

## డిసెంబర్ 21న జరగనున్న పోలియో రౌండ్‌లో 5 ఏళ్ల లోపు 3.52 లక్షల మందికి శాతం 100 వ్యాక్సినేషన్ చేయాలని కలెక్టర్ ఆదేశాలు





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 11)**
డిసెంబర్ 21న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లాలో శాతం 100 విజయవంతం చేయాలని కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులు మరియు వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. గురువారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఓల్డ్ సిఎల్జి బ్లాక్‌లో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు మరియు ఆరోగ్య సిబ్బందితో పల్స్ పోలియో సెన్సిటైజేషన్ సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 5 ఏళ్లలోపు వయస్సు గల 3,52,164 మంది పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించేలా ముందస్తు ప్రణాళికతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

వైద్య సేవలపై ప్రజల నుంచి పాజిటివ్ ఫీడ్‌బ్యాక్ రావాలి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండటం, మందుల పంపిణీ, పరీక్షల సూచనలు, డెలివరీ సేవలు, పారిశుధ్యం తదితర అంశాలపై ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొన్ని చోట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నందున వెంటనే లోపాల్ని సరిదిద్దాలని సంబంధిత మోలకు ఆదేశాలు జారీ చేశారు.

పిహెచ్‌సీ, యుపిహెచ్‌సీ వైద్యులు డ్యూటీలో అందుబాటులో ఉండాలని, మందుల కోసం బయటకు పంపకూడదని, డెలివరీ తర్వాత ఎలాంటి రుసుములు వసూలు చేయకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. వారానికి రెండు సార్లు సమీక్ష నిర్వహించి ఇకపై నెగెటివ్ ఫీడ్‌బ్యాక్ రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

కొన్ని పిహెచ్‌సీల్లో నెలకు 5 కన్నా తక్కువ డెలివరీలు జరుగుతున్నట్లు గుర్తించామని, కనీసం 10 డెలివరీలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

పోలియో కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి

డి ఎం హెచ్ ఓ డా.భాస్కర్ రాజు మాట్లాడుతూ జిల్లాలో 1600 వ్యాక్సినేషన్ బూత్‌లు, 52 పోలియో ట్రాన్సిట్ పాయింట్లు (పి టి పి), 63 మొబైల్ టీమ్‌లు ఏర్పాటు చేసిన విషయాన్ని వివరించారు. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, మార్కెట్లు, ప్రజా రవాణా ప్రదేశాల్లో ప్రత్యేక దృష్టితో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# సీ కే బి రిజర్వాయర్ కాలువలకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం





**గుత్తి డిసెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్ )**
అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం గుత్తి మండలం చెర్లోపల్లి గ్రామం నందు సీ కే బి రిజర్వాయర్ నుండి కాలువలకు నీటిని విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మొదటగా గంగమ్మ తల్లికి పూజా కార్యక్రమం నిర్వహించి కాలువలకు నీటిని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ సీకేబి రిజర్వాయర్ నుండి కాలువలకు విడుదల చేసిన నీరు ప్రవహిస్తూ మూడు చెరువులు పులేటి ఎర్రగుడి, అయ్యవారిపల్లి,పూలకుంట చెరువులకు నీరు వస్తుందని ఈ సందర్భంగా సదరు గ్రామాల రైతులు నీటిని వాడుకొని సక్రమంగా పంటలు పండించుకోవాలని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో గుత్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రతాప్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ శ్రీనివాసులు మండల అధ్యక్షులు లక్ష్మీ రంగయ్య మండల ప్రధాన కార్యదర్శి పల్లా సాంబశివ యాదవ్ డీసీ వైస్ చైర్మన్ రామకృష్ణ పెద్దొడ్డి %WUA% ప్రెసిడెంట్ బాల రామకృష్ణ పెద్దొడ్డి %WUA% తిరుపాల్ యాదవ్ చెర్లోపల్లి చిరంజీవి నాగరాజు నరసింహులు లక్ష్మణరావు నరేంద్ర తిమ్మప్ప గుత్తి మండల మరియు పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు చెర్లోపల్లి గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు అధికార సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రతి ఇంటికి నీళ్లు అందించాలని ప్రణాళిక



**చిప్పగిరి, డిసెంబర్, 11,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం, నంచర్ల గ్రామంలో గురువారం ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ వెంకటరమణి సందర్శించి ప్రతి ఇంటికి నీళ్లు అందించాలని ప్రణాళికలు వేశారు, పైప్ లైన్ ,టాప్ కనెక్షన్స్ ఎలా ఇవ్వాలి అని గ్రామంలో తిరిగి ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజశేఖర్, పంచాయతి సెక్రటరీ సురేంద్రనాథ్, తో చర్చించారు, జల జీవన్ మిషన్ భాగంగా ప్రతి ఇంటికి నీళ్లు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు శివలింగ, తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మఠం లో ఘనంగా బంగారు పల్లకి సేవ.



**ఎమ్మిగనూరు, డిసెంబర్, 11,(రిపబ్లిక్ న్యూస్):**
పవిత్ర తుంగభద్రా నది తీరాన వెలసిన ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో గురువారం అర్చకులు బృందావన ప్రతిమను బంగారు పల్లకిలో ఉంచి అశేష జనవాహిని నడుమ అంగరంగ వైభవంగా ఊరేగించారు. పల్లకీ సేవ చేయించిన భక్తుల పేరు మీద అర్చకులు సంకల్ప పూజలు నిర్వహించారు. అనంతరం బంగారు పల్లకిలో బృందావన ప్రతిమను ఉంచి వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ, మంగళ వాయిద్యాల నడుమ,భాజా భజంత్రీల నడుమ ప్రాకారం చుట్టూ ఊరేగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం దివాన్ శ్రీనాథ్ ఆచార్, బృందావన అర్చకులు కపీల్ స్వామి, వేదవ్యాస,సహాయ పీఆర్వో హొన్నాళ్ళి వ్యాసరాజాచార్, అనంత, గేట్ ప్రహ్లాద స్వామి తదితరులు పాల్గొన్నారు.శ్రీ మఠం సెక్యూరిటీ సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు

# గాది లింగేశ్వర స్వామి దర్శనం :ఎమ్మెల్యే బుసినే వీరుపాక్షి



**చిప్పగిరి ,డిసెంబర్, 11, (రిపబ్లిక్ న్యూస్)** ఆలూరు నియోజకవర్గం హాలహర్వి మండలం గుళ్యం గ్రామంలో గురువారం శ్రీ గాదిలింగేశ్వర స్వామి వారి పూల రథోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనా ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి గారు శ్రీ గాదిలింగేశ్వర స్వామి ని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది,అనంతరం అన్నదానం కార్యమానికి 11 వేల రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో వైయస్సార్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కడప మేయర్‌గా పాక సురేశ్ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జాయింట్ కలెక్టర్ ప్రకటన

**కడప,,డిసెంబర్, 11, (రిపబ్లిక్ న్యూస్)**: కడప కార్పొరేషన్ మేయర్ ఎన్నిక గురువారం జరిగింది. ఈ ఎన్నికల్లో కడప మేయర్‌గా పాక సురేశ్ ఎన్నికయ్యారు. కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన ఎన్నిక ప్రక్రియలో పాక సురేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు వైసీపీ కార్పొరేటర్లు. జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పర్యవేక్షణలో ఎన్నిక ప్రక్రియ జరిగింది. మేయర్ అభ్యర్థిగా పాక సురేశ్ అభ్యర్థిత్వాన్ని వైసీపీ కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, షఫీలు బలపరిచారు. దీంతో పాక సురేశ్ ఏకగ్రీవంగా మేయర్‌గా ఎన్నికైనట్లు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రకటించారు.అయితే, వైసీపీ పాలక వర్గంలోనే మేయర్ పదవి కోసం ముగ్గురు కార్పొరేటర్లు పోటీపడ్డారు. పోటీలో ఉన్న ముగ్గురిలో ఒకరిని ఎంపిక చేసేందుకు రంగంలోకి ఎంపీ అవినాశ్ రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డిలు దిగారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పోటీలో ఉన్న 47వ డివిజన్ కార్పొరేటర్ పాక సురేశ్‌ను మేయర్‌గా ఎంపిక చేశారు. ఎన్నికలో పాక సురేశ్‌ను అధికారికంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రకటించారు. స్థానిక ఎన్నికలు, మేయర్ పదవీకాలం మూడు నెలలు గడువు మాత్రమే ఉండటంతో తెలుగుదేశం పార్టీ పోటీకి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. గత కడప నగర మేయర్ సురేశ్ బాబు అవినీతి, అక్రమాలు వాస్తవమని తేలడంతో మేయర్ పదవిని కూటమి ప్రభుత్వం తొలగించింది. కాగా, కడప నగరమేయర్ ఎన్నిక సందర్భంగా ఎన్నికల అధికారి జేసీ అతిథి సింగ్‌కు వైసీపీ అభ్యర్థి బీఫామ్, ఏ ఫాం, విప్ నోటీసు కాపీలను వైసీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. అందరూ కార్పొరేటర్ల ఏకాభిప్రాయంతోనే మేయర్ అభ్యర్థిని ఖరారు చేశామని తెలిపారు. ఎవరూ అసంతృప్తికి లోను కాలేదని చెప్పుకొచ్చారు. వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్నవారే కార్పొరేటర్లుగా ఉన్నారని స్పష్టం చేశారు.

# ఆదోని జిల్లా జేఏసీ రిలే దీక్షలకు ప్రజా సంఘాల మద్దతు

## -ఆదోని జిల్లా చేయకపోతే మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటాం





**ఎమ్మిగనూరు, డిసెంబర్, 11,(రిపబ్లిక్ న్యూస్):**
ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో రెండో రోజు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదోని జిల్లా సాధనకై ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో మద్దతుగా పాల్గొన్న ఎమ్మిగనూరు వైఎస్ఆర్సిపి సమన్వయకర్త రాజీవ్ రెడ్డి యువసేన విద్యార్థి నాయకులు దీక్షా శిబిరంలో పాల్గొనడం జరిగింది , ఈ సందర్భంగా ఆదోని జిల్లా సాధన జేఏసీ గౌరవ అధ్యక్షులు కమల గణేష్ , బతకన్న, రాజీవ్ రెడ్డి యువసేన నాయకులు బాబూలాల్, చాంద్ బాషా, ఆదోని జిల్లా సాధన విద్యార్థి జేఏసీ నాయకులు శేఖర్ నాయుడు ఉదయ్, రఘు, కృష్ణ, కాజా, ఆఫ్రిద్ లు దీక్షలో కూర్చున్న సభ్యులకు పూలమాల, కండువా వేసి దీక్ష ప్రారంభించారు ఈ దీక్షకు ప్రజాసంఘాల నాయకులు ఎంపీజే రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాదీర్ మూమెంట్ ఫర్ యూత్ నాయకులు ఇస్మాయిల్ , చాంద్ , సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు రాజు, సిపిఐ ఎంఎల్ నాయకులు సత్యన్నా , మాల మహానాడు నరసన్న మాట్లాడుతూ ఆదోని జిల్లా గా ప్రకటించడానికి ఆదోని పట్టణానికి అన్ని అర్హతలు ఉన్నాయని ఇతర నియోజకవర్గాలకు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని రాయలసీమ పశ్చిమ ప్రాంత అభివృద్ధిని చేయాలంటే పరిపాలకులు ఆదోని జిల్లాగా ప్రకటించాలని పరిపాలన వికేంద్రీకరణ చేయాలని అభివృద్ధిలో వెనుకబడిన ఈ ప్రాంతం లో వలసలు నివారించాలంటే పరిశ్రమలు ఏర్పాటు ఉపాధి కల్పన సాగునీరు తాగునీరు అందుబాటులోకి వస్తే వలసలు ఆగుతాయని సాగునీరు తాగునీరకై పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను సరిగా తిన పూర్తి చేయాలని అన్నారు తక్షణమే కోటవే ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వీడి పశ్చిమ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేయాలని డిమాండ్ చేశారు ,ఈకార్యక్రమంలో,ఇమ్రాన్ ,ప్రకాష్ రెడ్డి , చికెన్ రాజా హుసేని ,సూర్యప్రకాశ్ రెడ్డి, నాగలదిన్నె మహమ్మద్, నూర్ భాషా గువ్వల దొడ్డి గిడ్డయ్య, రామకృష్ణ యాదవ్ ,భరత్ రెడ్డి ,బోయ శ్రీను, డిజి ఫణీంద్ర, రాము, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు

# అన్న క్యాంటీన్‌పై ఆకస్మిక తనిఖీ నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ ఆదేశాలు

## ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పరిశుభ్రత, సేవా ప్రమాణాలను పరిశీలించిన డాక్టర్ ఏ. సిరి







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 11)**
జిల్లా ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని అన్న క్యాంటీన్ ద్వారా ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె ఆకస్మికంగా క్యాంటీన్‌ను సందర్శించి వివిధ అంశాలను పరీక్షించారు.తనిఖీలో భాగంగా కలెక్టర్ వంటశాల పరిశుభ్రత, పాత్రల శుభ్రత, భోజనం చేసే ప్రాంతం, కూర్చునే సౌకర్యాలు, టోకెన్ వ్యవస్థ, తాగునీటి సదుపాయాలు, అందిస్తున్న భోజన నాణ్యతను సమీక్షించారు. అనంతరం క్యాంటీన్ సిబ్బంది మరియు భోజనం చేస్తున్న ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించారు.

భోజనం చేస్తున్న ఒక వ్యక్తి మాట్లాడుతూ, “మా బంధువు మూడు రోజుల క్రితం ఆస్పత్రిలో చేరారు. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి అన్న క్యాంటీన్‌లోనే భోజనం చేస్తున్నాము. తక్కువ ధరకు మంచి నాణ్యత భోజనం లభిస్తోంది. బయట కంటే ఇక్కడి భోజనం చాలా బాగుంది,” అని తెలిపారు. ఇతరులు కూడా భోజనం రుచిగా, నాణ్యంగా ఉందని అభిప్రాయపడ్డారు.

అన్న క్యాంటీన్ నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, పరిశుభ్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా పాటించాలని కలెక్టర్ సూచించారు. అలాగే భోజన నాణ్యతపై రోజువారీ తనిఖీలు నిర్వహించి రిజిస్టర్‌లో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

కలెక్టర్ వెంట జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కర్నూలును క్లీన్- గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుదాం

## 14వ తేదీ వరకు ఖాళీ స్థలాలు శుభ్రం చేయాలిస్వచ్ఛతకు సహకరించని యజమానులపై జరిమానాలు

## - రహదారులపై జంతువులు వదిలేసినా కఠిన చర్యలు: కమిషనర్ పి. విశ్వనాథ్



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 11)**
స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకుంటున్న కర్నూలును క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ వేగంగా చర్యలు తీసుకుంటోందని కమిషనర్ పి. విశ్వనాథ్ పేర్కొన్నారు. గురువారం నగరపాలక కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఆయన, నగర శుభ్రతపై పలు కీలక నిర్ణయాలను ప్రకటించారు.కమిషనర్ తెలిపారు, నగరంలో గుర్తించిన 325 ఖాళీ స్థలాలలో 14వ తేదీ లోపు యజమానులు స్వచ్ఛందంగా శుభ్రం చేసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. శుభ్రం చేయనట్లయితే కార్పొరేషన్ స్వయంగా శుభ్రం చేసి జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. పలుమార్లు నోటీసులు ఇచ్చినా 182 మందికే చేరాయి, మిగతా 143 మందికి ఆచూకీ లభించలేదని తెలిపారు. నోటీసులు అందకపోయినా శుభ్రత తప్పనిసరి అని కమిషనర్ స్పష్టం చేశారు.అదేవిధంగా, 23 మంది జంతు యజమానులు, 31 మంది పందుల పెంపకదారులను గుర్తించామని, వారంలోపు పశువులను నగర శివార్లకు తరలించాలని, లేదంటే వాటిని కార్పొరేషన్ ఆధీనంలోకి తీసుకుంటామని చెప్పారు. రహదారులపై జంతువులు సంచరించడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని, ఇకపై కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.

జనసమ్మర్ద ప్రాంతాలైన రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఆస్పత్రులు, విద్యాసంస్థలు, ప్రార్థన మందిరాలు వంటి ప్రదేశాల్లో వీధి కుక్కలు లోనికి రాకుండా వెంటనే ప్రహరీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. హోటళ్లు, రెస్టారెంట్లు, ఫంక్షన్ హాల్స్ మిగిలిన ఆహారాన్ని రహదారులపై పడేయడం వల్ల వీధి కుక్కల సమస్య పెరుగుతోందని, ఇకపై అలాంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని వెల్లడించారు.భవన నిర్మాణ వ్యర్థాల (సి%డ% డి వేస్ట్) నిర్వహణలో భాగంగా ట్రాక్టర్‌కి ?500, టిప్పర్‌కి ?1,000 చార్జీలు అమల్లో ఉన్నాయని, క్యూ ఆర్ కోడ్ ద్వారా చలాన్లు చెల్లించే సౌకర్యం కూడా ఉందన్నారు. ఎక్కడ పడితే అక్కడ సి%డ%డి వేస్ట్ వేస్తే జరిమానాలు తప్పవని స్పష్టం చేశారు. అవసరమైతే 7422992299 నంబరుకు ఫోన్ చేసి తక్షణ సేవలు పొందవచ్చని తెలిపారు.పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం, నగర అభివృద్ధి కోసం ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్న కమిషనర్, ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా సహకరిస్తే కర్నూలును ఆదర్శ క్లీన్ %డ% గ్రీన్ సిటీగా మార్చగలమని అన్నారు.స్టేడియం రోడ్డులో ఈట్-స్ట్రీట్ అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని, 45 స్టాల్స్‌కు మంచి స్పందన లభించిందని, మిగతా 15 స్టాల్స్‌ను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. అదేవిధంగా ఎల్ఆర్ఎస్, బిపిఎస్ పథకాలపై వివరాలు వెల్లడించారు.

కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888
శుక్రవారం12 డిసెంబర్ 2025

# కరాటే విజేతలను అభినందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డిసెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
నంద్యాల జిల్లా బనగాలపల్లెలో 07-12-2025 న ఆంధ్రప్రదేశ్ కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ కోలా ప్రతాప్ సమక్షంలో నిర్వహించిన 1st Andhra Pradesh Shito Ryu Karate Championship - 2025 లో జగ్గయ్యపేట పట్టణానికి చెందిన వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చి పతకాలను సాధించారు.



విజేతల వివరాలు :
సి.హెచ్.అభినయ్ – కాటా విభాగంలో గోల్డ్ మెడల్
పి.అభిషిక్త్ – కాటా కూమిటే విభాగాల్లో సిల్వర్ మెడల్స్ ,సి.హెచ్.గౌతమ్ హర్ష – కాటా విభాగంలో సిల్వర్ మెడల్పి.మోక్షజ్ఞ – కాటా విభాగంలో బ్రాంజ్ మెడల్ ఈ విజేతలను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభాప్రదర్శన చేసి పతకాలు గెలుచుకున్నందుకు వారిని ప్రత్యేకంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే విద్యార్థు లకు ఆశీర్వాదాలుఅందించారు.ఈ కార్యక్రమంలో బులియన్ మర్చంట్ అసోసియేషన్ సెక్రటరీ కొంకిమళ్ల మల్లు, కరాటే కోచ్ పూజ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# నందిగాంలో శ్రీ రామలింగేశ్వర ఆలయ పునరుద్ధరణ పనులపై ఎమ్మెల్యే సౌమ్య సమీక్ష

### 1.30 కోట్లు వ్యయంతో శోభాయమానంగా రూపుదిద్దుకుంటున్న దేవస్థానం







**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, డిసెంబర్ 11:(రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మెయిన్ సెంటర్‌లోని చారిత్రక శ్రీ శు కశ్యామలాంబ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన పునర్నిర్మాణ పనులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గురువారం ఉదయం సమీక్షించారు. ఆలయ వంశపారంపర్య చైర్మన్, దేవాదాయ శాఖ అధికారులు, వేదపండితులతో కలిసి ఆమె ఆలయ పరిసరాలను సందర్శించి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. రూ.1.30 కోట్ల సీఎజేఎఫ్ నిధులతో జరుగుతున్న ఉపాలయాలు, ముఖమండపం, ప్రధాన గర్భాలయం పునర్నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని అధికారులు వివరించారు. ఆలయ శిల్పకళ పూర్వ వైభవాన్ని తిరిగివ్వడానికి శాండ్‌బ్లాస్టింగ్ విధానాన్ని వినియోగిస్తూ పాత సున్నం, పెయింట్ల తొలగింపు పనులు నిపుణుల పర్యవేక్షణలో జరుగుతున్నాయని తెలిపారు. కొత్త రాతి ద్వారాల ఏర్పాటు, గర్భాలయంలోని సున్నితమైన నిర్మాణ పనులకు కొంతఅదనపు సమయంఅవసరమవుతున్నట్లు చెప్పారు. తరువాత ఎమ్మెల్యే సౌమ్య ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రహరీ గోడ నిర్మాణం, దాతల సహకారంతో జరుగుతున్న ఆఫీసు భవన నిర్మాణాలను కూడా ఆమె పరిశీలించారు. పనుల నాణ్యతపై రాజీ పడకుండా, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నందిగామ చరిత్రలో ప్రత్యేక స్థానమున్న ఈ శైవ క్షేత్రాన్ని మరింత



శోభాయమానంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట 13వ వార్డులో రోడ్ల పనులకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే తాతయ్య ప్రారంభం - ప్రజా సదుపాయాల అభివృద్ధికి కట్టుబాటు





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డిసెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
పట్టణంలోని 13వ వార్డులో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం మంగళవారం వేడుకలా జరిగింది. స్థానికశాసనసభ్యుడు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పూజా కార్యక్రమం నిర్వహించి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ "పార్టీలకతీతంగా ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన మా ప్రభుత్వ ధ్యేయం. రోడ్లు మాత్రమే కాదు ప్రతి ఇంటికీ శు భ్రమైన మంచినీటి సరఫరా, పట్టణంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, వ్యర్థాల నిర్వహణ, వీధి శుభ్రత పై ప్రత్యేక దృష్టి" అని పేర్కొన్నారు.
అంతేకాక, రాత్రి సమయంలో భద్రత, వెలుగుల కోసం అన్ని వీధుల్లో %LED% దీపాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనాణ్యమైన విద్య, ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి రావడం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని వివరించారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ "పట్టణాభివృద్ధిని కేవలం రోడ్లతో మాత్రమే కొలవలేం. డ్రైనేజీ, శుభ్రత, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై మున్సిపాలిటీ ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోంది" అని తెలిపారు. కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్



కాటగాని శివకుమారి నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ తులసి వెంకటకృష్ణారావు, నాయకులు భారత లక్ష్మీనారాయణ, పున్నా ఉపేంద్ర, కర్లపాటి కొండ, బత్తిన శీను, తంగేళ్ల శ్రీను, భారత జగన్, మోరె బాబీ, కందిబండ రమేష్, తుమ్మడపు శ్రీను తదితరులు పాల్గొన్నారు. కౌన్సిల్ సభ్యులు, శ్వేతసేనలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# “రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం”

### సింగసముద్రం గ్రామ పంచాయతీ లో 80% రాయితీపై ఉలవ విత్తనాల పంపిణీ

### - కూటమి ప్రభుత్వ నాయకులు




**రామకుప్పం, 11,డిసెంబర్( రిపబ్లిక్ న్యూస్ )**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా.. కుప్పం నియోజకవర్గం, రామకుప్పం మండలం, సింగసముద్రం గ్రామ పంచాయతీలో రైతులకు భారీ రాయితీపై విత్తనాల పంపిణీ కార్యక్రమం జరిగింది.వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి రైతులకు 80 శాతం సబ్సిడీపై ఉలవ విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం రైతుల శ్రేయస్సుకు పెద్దపీట వేస్తోందని, పెట్టుబడి భారం తగ్గించేందుకు ఇలాంటి రాయితీలు కల్పిస్తోందని తెలిపారు. రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంసీ డైరెక్టర్ మరియు జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పవన్ కుమార్, సింగసముద్రం గ్రామ పంచాయతీ టీడీపీ అధ్యక్షులు సి.సుబ్రహ్మణ్యం మరియు పంచాయతీ సెక్రటరి వాసు యూనిట్ ఇంచార్జి కృష్ణప్పమండల తెలుగు యువత అధ్యక్షులు బాలకృష్ణ, ఇతర కూటమి నాయకులు, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# వత్సవాయిలో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డిసెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
వత్సవాయి మండలంలోని పలు గ్రామాలకి చెందిన 24 మంది అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన తర్వాత చేసిన దరఖాస్తులపై ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 9,19,147 మంజూరైంది. ఈ చెక్కులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గురువారం తన నివాసంలో బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధృక్పథం అభినంద నీయం. వైద్య ఖర్చులకారణంగా ఎవరూ ఇబ్బందులు పడకూడ దనే ఉద్దేశంతో సీఎం రిలీఫ్ ఫండ్‌ను ప్రభుత్వం మరింత వేగవంతంగా అందిస్తోంది” అని అన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమానంగా తీసుకుని రాష్ట్ర పునర్నిర్మాణ దిశగా అడుగులు వేస్తోందని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, ఆరోగ్యం, విద్య, ఉపాధి వంటి రంగాల్లో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజలకుఅవసరమైన సమస్యలు ఏవైనా ఉన్నా ఎప్పుడైనా తనను సంప్రదించా లని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, మండల టిడిపి అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, కొఠారు రాంబాబు, కెనాల్ వైస్ చైర్మన్ మన్నె నారాయణరావు, నెల్లూరి శ్రీనివాసరావు, పెద్ది రామారావు, ఉయ్యూరి అప్పారావు, ఇంజి. రామారావు, కనపర్తి పాపారావు, కర్నాటి రఘు, ఉప్పుగండ్ల వెంకటేశ్వరరావు, నర్మనేని శ్రీను, ఆదిమల్ల రమేష్, నందమూరి శ్రీను, కట్టా నవీన్, చందు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.




# జగ్గయ్యపేటలో తుఫాన్‌తో దెబ్బతిన్న రోడ్డు ప్యాచ్‌వర్క్‌ను ఎమ్మెల్యే తాతయ్య ఆకస్మిక పరిశీలన





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డిసెంబర్11 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట ఇటీవలి ‘మొంథా’ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న జగ్గయ్యపేట పట్టణంలోని రోడ్డుపై జరుగుతున్నప్యాచ్‌వర్క్ మరమ్మత్తు పనులను శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గురువారం ఆకస్మికంగా పరిశీలించారు.ఎమ్మెల్యే రోడ్డు మరమ్మత్తుల నాణ్యత, పనుల పురోగతి, ప్యాచ్‌లు వేయడంలో అనుసరిస్తున్న సాంకేతిక ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు జరిపి ఎటువంటి రాజీ లేకుండా నాణ్యతతో పూర్తిచేయాలని ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ అధికారు లకు, కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు కలగకుండా చేయడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అనిపేర్కొంటూ, పనుల వేగాన్ని పెంచి త్వరిత గతిన పూర్తి చేయాలని స్పష్టమైన సూచనలు ఇచ్చారు.
ప్రతి పని పారదర్శకంగా, ప్రామాణికంగా ఉండాలని, నాణ్యత విషయంలోఅలసత్వం ప్రదర్శిస్తే సహించబోమని హితవు పలికారు. రోడ్ పునరుద్ధరణ పూర్తయిన తర్వాత ప్రజలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఉపశమనం కలుగుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న వారు:మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ తులసి కృష్ణారావు,మైనేని రాధాకృష్ణ, కానూరి కిషోర్, గట్టిడి దుర్గాప్రసాద్,18వ వార్డు కౌన్సిలర్ సంగెపు బుజ్జిబాబు, 14వ వార్డు కౌన్సిలర్ నకిరకంటి వెంకట్,9వ వార్డు కౌన్సిలర్ పేరం సైదేశ్వరరావు,మల్లెలకొండయ్య, గుంజ నరసయ్య, కర్నాటిరఘు, ఆదిమళ్ల రమేష్, ప్రకాశ్, ఆర్ అండ్ బీ అధికారులు మరియు కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# జుజ్జూరులో గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుక ఘనంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు డిసెంబర్11 (రిపబ్లిక్ న్యూస్)**
వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుక జిల్లా స్థాయిలోఆకర్షణగా నిలిచింది. మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినం శాంతి, ప్రేమ, సేవ, సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. యేసుక్రీస్తు బోధనలు ప్రతి వ్యక్తికి మార్గదర్శకమై, వాటిని ఆచరణలో పెట్టడం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమవు తుందని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ పరస్పర




సహకారం, స్నేహభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు క్రిస్మస్ సందేశం అందించి శాంతి, ఐక్యత, మానవ సేవల ప్రాధాన్య తను ప్రజలకు వివరించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు




నిర్వహించి గ్రామ ప్రజల అభ్యున్నతికై దేవుని ఆశీర్వాదం కోరారు. కార్యక్రమంలో కూటమి నేతలు, క్రిస్టియన్ సంఘపెద్దలు, గ్రామ నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాస్టర్స్ ఫెలోషిప్ తరఫున ఎమ్మెల్యే సౌమ్యకు శాలువా కప్పి సన్మానం చేశారు.


# పిఎమ్ఏవై జి+3 ఇళ్ళు బాధితులకు ఎప్పుడు ఇస్తారు

## బ్యాంక్ వారి నుండిఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రధాన మంత్రి అవాస యోజన కింద పేదలకు ఇళ్ళు ఇచ్చే కార్యక్రమం 2019లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకం ఆనాడు పథకం మొదలు అయిన తరువాత చాలా చోట్ల చాలా మంది ఇళ్లకు అప్లికేషన్ పెట్టుకున్నారు. చాలా మందికి ఇళ్ళు చేతివరకు వచ్చాయి అంటే కట్టడం అయిపోయింది. కానీ నందిగమలో మాత్రం చాలా వరకు పూర్తి కాలేదు హనుమంతుపాలెం రోడ్డులో ఆ అరకొరగా కట్టిన చోట ఇప్పుడు ఏమి జరుగుతుందో అక్కడ ఎలా ఉందో మరి ఆ అధికారులకే తెలియాలి. అక్కడ పట్టించుకునేవారు లేరు ఇళ్ళకు పెట్టుకుని ఇంకా ఇళ్ళు చేతికి రాక మధ్యలో ప్రభుత్వం మారి వైస్సార్ వాళ్ళు వచ్చి పట్టించుకున్నట్టు నటించి బ్యాంక్ లో హడావుడి చేసి ఇళ్ళ స్థలాలు కేటాయించిన వారిని హడావుడిగా పిలిచి ఇళ్ళు వెంటనే ఇచ్చే వారిలాగా బ్యాంక్ లో సంతకాలు చేయించుకుని బ్యాంక్ లో టిడ్కో హౌసింగ్ వారి అకౌంట్ లో డబ్బులు వేశారు. తర్వాత ఇల్లులు కట్టలేదు ఆతర్వాత బ్యాంక్ వారు ఇళ్ళు మంజూరు అయిన వారిని టార్గెట్ చేస్తూ ఫోన్,మెస్సేజ్, ఇమెయిల్స్ ఇలా అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారు. కానీ వైస్సార్ పార్టీ ముఖ్యమంత్రి కిక్కురుమనలేదు ప్రజల ఇబ్బందులు పట్టించుకోలేదు. తర్వాత ప్రభుత్వం మారింది తెలుగుదేశం జనసేన బిజేపి కూటమి ప్రభుత్వం వచ్చింది. ప్రజలారా మీకు మేము అండగా ఉంటాము. మీకు జి౦3 ఇళ్ళు ఇస్తాము. మీరు కట్టిన డబ్బులు వడ్డీతో సహా మాఫీ చేస్తామని చెప్పారు. ఐతే కొంతమాత్రమే చేశారు ఇంకా చేయాల్సింది ఉన్నది. శాంక్షన్ అయిన వారు బ్యాంక్ వారి వద్ద వడ్డీ పెరిగి సిబిల్ పడిపోయి అద్దె ఇళ్లల్లో అద్దెలు కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇవ్వన్నీ దృష్టిలో ఉంచుకుని అధికారులు నాయకులు, ప్రజా ప్రతినిధులు, కూటమి అధినేతలు, నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవణ్ కళ్యాణ్ లు మా సమస్యలు త్వరగా పరిష్కరించాలని ప్రజలు మీ మీద కూటమి ప్రభుత్వం మీద పెట్టుకున్న నమ్మకంతో బలంగా కోరుతున్నారు.



# నందిగామలో వైభవంగా అయ్యప్ప ఇరుముడి మహోత్సవం



**ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, డిసెంబరు 11:(రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలోని కోదండ రామాలయంలో అయ్యప్ప స్వామివారి పవిత్ర ఇరుముడి మహోత్సవం మంగళవారం భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. గురుస్వాముల మార్గదర్శకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యాలో హాజరై "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు.మహంకాళి వెంకటేశ్వరరావు (వెంకన్న గురుస్వామి), ఏచూరి రామకృష్ణ (రాము స్వామి)ల ఆధ్వర్యంలో జరిగిన ఇరుముడి కట్టే కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ కె. పద్మనాభన్ నంబూద్రి (పప్పా గురుస్వామి) వేదోచ్చరణ మధ్య సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్థానిక నేతలతో కలిసి స్వామివారిని దర్శించుకొని భక్తులతో కలిసి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఇక ఆలయ పరిసరాలు రోజంతా భక్తుల సంచారంతో కిక్కిరిసిపోయింది.

# రాయపాటి గోవర్ధనమ్మ కుటుంబాన్ని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శ



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మండలం, లచ్చపాలెం గ్రామంలో గురువారం రాయపాటి గోవర్ధనమ్మ పెద్దకర్మ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో హాజరై, గోవర్ధనమ్మ కుటుంబసభ్యులను పరామర్శించారు.అయితే, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరా లని భగవంతుని ప్రార్థించారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు.

# "నందిగామలో కోటి సంతకాల ఉద్యమం

## : ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకత"





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్11 (రిపబ్లిక్ న్యూస్)**
మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు నేతృత్వంలో నందిగామ టౌన్‌లో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జెండా ఊపి ప్రారంభమైంది. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజలు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సుమారు 60,000 సంతకాలు సేకరించి, ప్రైవేటీకరణ నిర్ణయానికి ప్రజా వ్యతిరేకతను వ్యక్తం చేశారు. డాక్టర్ జగన్ మోహన్ రావు తెలిపారు, "ప్రైవేటీకరణ వల్ల పేద, సామాన్య విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుంది. ప్రజల కోటి సంతకాలు ప్రభుత్వానికి సరిగ్గా చెబుతున్న సంకేతం."వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సముదాయాల సహకారంతో, ప్రజా హక్కుల పరిరక్షణ కోసం ఈ ఉద్యమాన్ని కొనసాగించ నుంది అని ఆయన తెలిపారు.

# నందిగామలో కొత్త తడి, పొడి డస్ట్‌బిన్లు పంచి పట్టణ శుభ్రతకు దోహదం




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్11 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణ పరిశుభ్రతను మరింత మెరుగుపర్చేందుకు నందిగామ పురపాలక సంఘం పరిధిలో కొత్త తడి, పొడి చెత్త డస్ట్‌బిన్లు పంపిణీచేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, కూటమి నేతలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే సౌమ్యగారు, పట్టణ ప్రజలందరిని చెత్త వేరు వేరు చేయే అలవాటును పెంపొందించాలని పిలుపునిచ్చారు. పారిశుద్ధ్య కార్మికుల పని భారం తగ్గించేందుకు, శుభ్రమైన నందిగామ నిర్మాణంలో ఈ కొత్త డస్ట్‌బిన్లు కీలకంగా ఉంటాయని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమం లో పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను తెలుసుకొని, ప్రభుత్వ తరపున అన్ని అవసరమైన సౌకర్యాలు, రక్షణ సామగ్రి అందజేస్తామని హామీ ఇచ్చారు.

# త్రాగునీరు సమస్యను పరిష్కరించి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన అధికారి







**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్) డిసెంబర్ 11**
రామసముద్రం మండలం మానేవారి పల్లి గ్రామ పంచాయతీ నందు పైప్ లైన్ లీకేజి మరమ్మతులు గురించి మంగళవారం ప్రచురించిన కథనానికి స్పందించి డిప్యూటీ ఎంపీడీఓ,పంచాయతీ కార్యదర్శి గురువారం సందర్శించి పనుల పురోగతి పై వాకబు చేసి పని పూర్తి చేయడం జరిగింది.అలాగే మానేవారి పల్లి నందు గల అంగన్వాడీ మరియు స్కూల్ విజిట్ చేసి మధ్యాహ్నం భోజనం పరిశీలించి సంతోషం వ్యక్తం చేయడం జెరిగింది...ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎంపీడీఓ గపూర్ బాషా పంచాయతీ కార్యదర్శి సోమశేఖర్ సర్పంచ్ బాలప్ప టీడీపీ గ్రామ అధ్యక్షులు భువనేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు...

# ఎన్‌టీఆర్ జిల్లాలో సాఫీగా ధాన్యం కొనుగోళ్లు రైతులకు ఎక్కడా ఇబ్బందుల్లేవని కలెక్టర్ భరోసా



**ఎన్‌టీఆర్ జిల్లా, విజయవాడ డిసెంబరు 11:(రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లు ఎలాంటిఅంతరాయం లేకుండా సాఫీగా జరుగుతున్నా యని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ వెల్లడించారు. తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి తో కలిసి గురువారం విస్సన్నపేట, గంపలగూడెం, పెదకొమిర్ ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలనుఆమెపర్యవేక్షించారు.
ఈ సందర్భంగా స్థానిక రైతుసేవా కేంద్రాల్లో రైతులకు అందుతున్న సేవలను పరిశీలించిన ఇలక్కియ, రైతులతో మాట్లాడుతూ మద్దతు ధరకు విక్రయించడంలో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురవుతున్నా యా అని ఆరాతీశారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రైతులకు సేవలు అందించడంలో అలసత్వం ఉండకూడదని అధికారులు, సిబ్బందికి స్పష్టం చేశారు. తిరువూరు డివిజన్‌లో 53, నందిగామలో 46, విజయవాడ డివిజన్‌లో 37 ఆర్‌ఎస్‌కే కేంద్రాలు కొనుగోలు కార్యక్రమాలనునిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 23,21,400 ఖాళీ గోనె సంచులు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఇప్పటివరకు 70,156 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని, రైతులకు సుమారు రూ.146 కోట్ల చెల్లింపులు 24 గంటల్లోపే వారి బ్యాంకు ఖాతాల్లో జమచేసినట్లు ఇలక్కియ పేర్కొన్నారు.

# పంచాయితీ త్రాగునీటి మోటర్ ను వాడుకుంటున్న ప్రైవేట్ వ్యాపారి.

## అడిగినందుకు మహిళ సర్పంచికి బూతులు. - కలెక్టర్ కు ఫిర్యాదు.





**ఓబులవారిపల్లి డిసెంబర్ 11 రిపబ్లిక్ న్యూస్.**
కడప చెన్నై హైవే రోడ్డు పక్కన ఉన్న గాయత్రి రెస్టారెంట్ మరియు వాహనాల సర్వీస్ సెంటర్లు గోవిందపల్లి పంచాయతీకి చెందిన త్రాగునీటి మోటర్ ను గ్రామ ప్రజల త్రాగునీటి అవసరాలకు కాకుండా వారి సొంత అవసరాలకు కనెక్షన్ తీసుకొని ఉపయోగించుకుంటున్నారు ఇటీవల కురిసిన ద్విత్వా తుఫాను కారణంగా ఓబులవారిపల్లె మండలం గోవిందు పల్లె పంచాయతీ లో ని కురుగుంట్లపల్లె,గోవిందం పల్లె, శంకరాపురం హరిజనవాడ, కమ్మ పల్లె, శంకరాపురం, త్రాగినీటి బోర్లు చెడిపోయి రిపేరుకు రావడంతో గ్రామ సర్పంచి ధనమ్మ ఆయా గ్రామాలను సందర్శించి త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకొని తిరిగి రాచపల్లి కురుకుంట్ల పల్లె మోటార్లను రిపేర్ చేయించి త్రాగినీటి సమస్యను రెండు గ్రామాల్లో పరిష్కరించారు అనంతరం మిగిలిన మూడు గ్రామాల్లో మోటార్లను రిపేర్ చేయడానికి ఇవ్వడం జరిగిందని, శంకరాపురం హరిజనవాడ త్రాగునీటి సమస్య పరిష్కారానికి గోవిందం పల్లెకు చెందిన కడప హైవే రోడ్డు పక్కన వేసిన త్రాగినీటి మోటారు అక్కడ నిరూపియోగముగా ఉన్నదని ఆ మోటర్ ని వెలికి తీసి శంకరాపురం హరిజనవాడలో బిగించి వారి సమస్యను పరిష్కరించాలని ఆ మోటార్ వద్దకు వెళ్ళగా ఆ మోటర్ ని గాయత్రి రెస్టారెంట్ వాహనాల సర్వీస్ సెంటర్ రూముల యజమాని వారి అవసరాలకు ఉపయోగించుకుంటుడగా ఆ మోటార్ విప్పడానికి స్థానిక సర్పంచి ధనమ్మ సిబ్బందితో ఇప్పడానికి వెల్లి అక్కడ పరిస్థితిని గమనించి ఈమోటరు గ్రామపంచాయతీకి గ్రామ ప్రజల అవసరాలకి వేసినదని మీరు మీ సొంత అవసరాలకు వాడుకోవడం నేరమని ఈ విషయమై పై అధికారులకు మీ మీద కంప్లైంట్ చేస్తానని చెప్పడంతో గాయత్రి రెస్టారెంట్ మరియు వాహనాల సర్వీస్ సెంటర్ రూముల యజమాని ఈశ్వరయ్య వారిని అడ్డుకొని సర్పంచ్ ధనమ్మ ను నానా బూతులు తిట్టారని దుర్భాషలాడారని ఈ మోటార్ కనెక్షన్ నాదని ఇప్పడానికి వీలు లేదని మీకు దిక్కున చోట చెప్పుకోండని బూతుల దండకం అందుకున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు,ఈ విషయమై అన్నమయ్య జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని మహిళా సర్పంచ్ అని చూడకుండా నామీద దౌర్జన్యం చేసి దుర్భాషలాడిన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని ఆ ప్రకటనలో ఆమె కోరారు అలాగే ఓబులవారిపల్లె పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ నాయుడు కు ఫిర్యాదు చేశామని అయన ఆర్ డబ్ల్యూ యస్ అధికారులకు ఫిర్యాదు చేయండి సమస్య పరిష్కారమవుతుందని ఉచిత సలహా ఇచ్చారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు

# కృష్ణా నదిలో గుర్తు తెలియని మృతదేహం కలకలం

**ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం డిసెంబర్11 (రిపబ్లిక్ న్యూస్)**ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద కృష్ణా నదిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం వెలికితీగింది. వయస్సు సుమారు 35 నుంచి 40 ఏళ్ల మధ్యగా అంచనా.నీటిలో ఎక్కువసేపుఉండడంతో మృతదేహం ఉబ్బిపోయి, వ్యక్తి గుర్తింపు కష్టంగా మారింది.సమాచారం అందుకున్న ఇబ్రహీంపట్నం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ మర్చురీకి తరలించారు. పోలీసులు మృతుడి వివరాలు గుర్తించే పనిలో ఉన్నారు.





ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసేందుకు సహకరించండి

**ఆర్వో కమిషనర్ విశ్వనాథ్**

**ఎన్నికల పారదర్శకతకు బూత్ స్థాయి మ్యాపింగ్ కీలకం రాజకీయ పార్టీలతో ఆర్వో సమావేశం**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 11)**
కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ (సిస్టమాటిక్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను ఖచ్చితత్వంతో, ఎలాంటి లోపాల్లేకుండా పూర్తి చేయాలని రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ మేరకు గురువారం నగరపాలక కార్యాలయంలో అసిస్టెంట్ ఆర్వోలు, రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్వో మాట్లాడుతూ, ప్రతి బూత్‌లో ఎస్ఐఆర్ మ్యాపింగ్‌ను అత్యంత జాగ్రత్తతో నిర్వహించాలని సూచించారు. ఓటర్ వివరాలు, చిరునామా ధృవీకరణ, కుటుంబ సభ్యుల సమాచారం తప్పక బూత్ యాప్‌లో సరిగ్గా నమోదు చేయాలని తెలిపారు. మ్యాపింగ్‌లో నిర్లక్ష్యం జరిగినట్లయితే ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.
కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 2,74,803 మంది ఓటర్లలో 37,561 మ్యాపింగ్, 15,821 ప్రోజనీ నమోదు పూర్తయిందని వివరించారు. ప్రస్తుతం ఎస్ఐఆర్ పురోగతి 19.46% వద్ద ఉందని చెప్పారు. ప్రతి బూత్‌లో 100% మ్యాపింగ్ లక్ష్యంగా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టినట్లు తెలిపారు.
జిల్లా కలెక్టర్ నియామకంతో ముగ్గురు అదనపు ఏఈఆర్వోలు ఆర్.జి.వి. కృష్ణ (అదనపు కమిషనర్), కె.వి. సతీష్ కుమార్ రెడ్డి (డిప్యూటీ కమిషనర్), పి.వి. శేష సాయి (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) ప్రతిరోజూ బీఎల్వో, సూపర్వైజర్ల పనితీరును సమీక్షిస్తున్నట్లు తెలిపారు.
బీఎల్వోలు ఇంటింటికీ వెళ్లి మ్యాపింగ్ చేయడం, సూపర్వైజర్లు ప్రతిరోజూ సందర్శించిన ఇళ్ల సంఖ్య, కుటుంబ వివరాల నమోదు, పురోగతి వంటి అంశాలను పరిశీలిస్తున్నారని ఆర్వో వివరించారు. ఓటర్ల చేర్పులు, తొలగింపులు, వయస్సు ధృవీకరణ, చిరునామా నిర్ధారణ వంటి అంశాలను పూర్తిగా పాటిస్తే కర్నూలు రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా నిలుస్తుందని ఆర్వో విశ్వాసం వ్యక్తం చేశారు. సమావేశంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు, తహసిల్దార్ రవికుమార్, అదనపు ఏఈఆర్వో కె.వి. సతీష్ కుమార్ రెడ్డి, ఉప తహసిల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిటైక్వాండో పోటీలలో బంగార పథకం సాధించిన

# మంగంపేట విద్యార్థి రామ్ చరణ్ కి సన్మానం.

**ఓబులవారిపల్లి డిసెంబర్ 11 రిపబ్లిక్ న్యూస్**
ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామపంచాయతీ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి రామ్ చరణ్ రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో బంగారు పతకం సాధించినందుకు గాను రామ్ చరణ్ ను జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైల్వే కోడూరు రూరల్ సీఐ శ్రీనివాసులు, స్థానిక సర్పంచ్ మినుకు సుధాకర్, ఉప సర్పంచ్ కౌలూరి మధుసూదన్ రెడ్డి, పాల్గొన్నారు, మంగంపేట గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్ఆర్ సెంటర్ వన్ లో మూడో వీధిలో నివాసముంటున్న ఓబులేసు లక్ష్మీదేవి కుమారుడైన రామ్ చరణ్ జడ్పీహెచ్ఎస్ స్కూల్లో విద్యార్థికి టైక్వాండో కోచింగ్ శివాజీ మాస్టర్ ఆధ్వర్యంలో కోచింగ్ తీసుకున్న రామ్ చరణ్ తైక్వాండో రాష్ట్ర పోటీలలో బంగారు పతకం సాధించడం గర్వంగా ఉందని విద్యార్థి ప్రతిభను గుర్తించి





జడ్పీ హైస్కూల్ వారు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు
ముఖ్య అతిథులకు పాల్గొన్న సీఐ సర్పంచి ఉపసర్పంచ్లు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలలో కూడా ప్రతిభను కనబరచాలని అవి మీ భవిష్యత్తుకు ఉపయోగపడతాయని తెలియజేశారు తల్లిదండ్రులు విద్యార్థుల మనస్తత్వాలను అర్థం చేసుకొని వారిని క్రమశిక్షణతో మంచి మార్గంలో నడిపించాలని వారు ఎందులో ప్రతిభ కనబరుస్తున్నారో గమనించి ప్రోత్సహించాలని ఈ సందర్భంగా వారు తల్లిదండ్రులను కోరారు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన బొండా ఉమ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, డిసెంబర్ 11: (రిపబ్లిక్ న్యూస్)**
గురువారం సాయంత్రం BRTS రోడ్‌లోని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో 32వ డివిజన్‌కు చెందినలబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో వలివర్తి రఘురామరాజుకు 1,22,220, మద్దిరాల కిరణ్ కుమార్‌కు 20,524 విలువైన చెక్కులను హస్తగతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొండా ఉమ మాట్లాడుతూముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అత్యవసరపరిస్థితుల్లో అండగా నిలుస్తుందని, ముఖ్యంగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోవడంలో ఇబ్బంది పడుతున్న వారికి ఈ నిధి ఎంతో



ఉపయోగపడు తోందని తెలిపారు. తన కార్యాలయంలో ప్రతిరోజూ పారదర్శకంగా, ఎటువంటి అవినీతి లేకుండా లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని, అవసరమైతే ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారు సమర్పించిన రసీదులను పరిశీలించి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సాయం అందజేస్తున్నా మని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల ఆరోగ్య పరిరక్షణను ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నారని, వారి సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగ పడుతున్నాయని బొండా ఉమ అన్నారు. గత 18 నెలల్లో 9 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసి వారి ఆర్థిక భారాన్ని తగ్గించామని, 2014-2019 మధ్యకాలంలో 35 కోట్ల సహాయాన్ని ప్రజలకు అందించామని గుర్తుచేశారు. అనేక కుటుంబాలకు ఇది పెద్ద ఆసరాగా నిలిచిందని తెలిపారు. నియోజకవర్గ ప్రజాసమస్యలను అహంకారంగా కాకుండా బాధ్యతగా, జవాబుదారీతనం తో పరిష్కరించడానికి కట్టుబడి ఉన్నానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఎవరైనా ఏ సమస్యతోనైనా సంప్రదించవచ్చని తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే తన ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్, 32వ డివిజన్ ఇంచార్జ్, విజయకృష్ణ సూపర్ బజార్ చైర్మన్ వెలగ సురేష్, టిడిపి నాయకులు ఇప్పిలి రామ్మోహన్, డివిజన్ సెక్రటరీ నవీన్, కె.సాంబశివరాజు, పి.నగేష్, బాబురావు, జీ.వీరా రెడ్డి, వెంకన్న, ఆంజనేయులు, సునీల్ తదితరులుపాల్గొన్నారు.

# జిల్లాలోని వివిధ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్.





**నంద్యాల క్రైమ్ డిసెంబర్ 11,(రిపబ్లిక్ న్యూస్)**
నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ గురువారం నాడు ఆత్మకూరు సబ్ డివిజన్ నందికొట్కూరు రూరల్ సర్కిల్ పరిధిలోని మిడ్తూరు, బ్రాహ్మణకోట్కూరు మరియు నందికొట్కూరు టౌన్ పోలీసు స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలు, కేసు రికార్డులు, ప్రజా సంబంధాలు, సిబ్బంది విధి నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు. స్టేషన్ పరిసరాలు ,లాకప్ గదులు పరిశీలించి పరిశుభ్రంగా ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదిదారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశిస్తూ పోలీసుల పనితీరుపై అరా తీశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో విని, ముఖ్యంగా వృద్ధులు, నిరుపేదలు, మహిళలు వంటి బలహీన వర్గాల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు. పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా విచారించి పరిష్కరించాలని,ముఖ్యంగా గ్రేవ్ మరియు ప్రాపర్టీ కేసులు ఛేదించడం దర్యాప్తు వేగవంతం చేయాలని సూచిస్తూ వివిద రికార్డులను పరిశీలించారు. స్టేషన్ రికార్డులు,%జజుచీూ% లో రోజువారీగా పూర్తి చేయాలని ఆదేశించారు. అత్యవసర సంఘటనలపై త్వరితగతిన స్పందించేలా ఎస్హెచ్ఓ లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ లో బాగంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని మరియు మోటారు వాహన చట్టాన్ని అమలుచేయాలని డ్రంకెన్ డ్రైవ్, ఒపెన్ డ్రింకింగ్ లపై ప్రత్యేక దృష్టి ఉంచి తనిఖీలు చేపట్టాలన్నారు.
నేర నియంత్రణ, చట్ట వ్యతిరేకమైన వాటి అక్రమ రవాణా వంటి కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణతో పాటు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌడీషీటర్లు, చెడునడత వ్యక్తులపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణ మరియు మహిళలు చిన్నపిల్లల భద్రతపై ప్రత్యేక ప్రణాళికతో ఎలాంటి పక్షపాతం లేకుండా నేర నియంత్రణ నిక్కచ్చిగా అమలుచేయడం జరుగుతుందన్నారు. స్టేషన్ నందు 112 టోల్ ఫ్రీ నంబర్ కు ఉపయోగించే ట్యాబ్ లు,వాటిని సిబ్బంది ఉపయోగిస్తున్న పనితీరుపై ఆరా తీసి, బీట్ డ్యూటీలలో పోలీసులు తప్పనిసరిగా ఉపయోగించాలని పలు సూచనలు చేయడం జరిగింది.

# స్వీట్ బేకరీ ని ప్రారంభించిన ముక్కా వరలక్ష్మి.





**ఓబులవారిపల్లి డిసెంబర్ 11 రిపబ్లిక్ న్యూస్.:** ఓబులవారిపల్లి మండలం చిన్నవారపాడు గ్రామం కడప చెన్నై హైవే రోడ్డు పక్కన స్వీట్ బేకరీని గురువారం ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. చిన్న ఓరంపాడు క్రాస్ రోడ్ వద్ద ఉన్న కావుటూరు గజేంద్రనాయుడు కాంప్లెక్స్‌లో కుప్పం నియోజకవర్గానికి చెందిన లోకేష్ కుమార్ స్వీట్ బేకరీ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా ఆమె మాట్లాడుతూస్థానిక వ్యాపారాలు అభివృద్ధి చెందాలంటే ఇలాంటి చిన్న, తరహా వ్యాపారాలు ప్రోత్సహించాలని ముందుకు రావడం ఎంతో ముఖ్యమన్నారు వ్యాపార అభివృద్ధితో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ఆమె అభిప్రాయపడ్డారు, ఈ బేకరీలో సుమారు పదిమంది వర్కర్లకు ఉపాధి లభించినదని ఈ తరహా చిన్న పరిశ్రమలు ప్రారంభించడం వల్ల స్థానికులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారుఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కావుటూరి గజేంద్రనాయుడు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ఒకరికి గాయాలు



**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబరు 11 రిపబ్లిక్ న్యూస్**
రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు తీవ్ర గాయాల పాలైన సంఘటన చౌడేపల్లిలో చోటుచేసుకుంది .సంత గేటు వీధి నుంచి ఆమెని గుంటకు వెళ్లే మార్గంలో కందికుంట కట్టపై ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో సోమల మండలం ఎర్ర నాగులపల్లి కి చెందిన రామ్మోహన్ 49 కు కాలు విరిగిపోగా, మరో స్కూటరిస్టు పులికోన వంక సురేంద్రకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడ్డ వారిద్దరిని 108 సేవల ద్వారా స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఇక్కడ రామ్మోహన్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# లింగ స్టోరేజ్ వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమం



**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 11 పబ్లిక్ న్యూస్**
చౌడేపల్లి పరిధిలోని చిట్రెడ్డిపల్లి లో గురువారం పశువులకు గర్భకోస చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరం నందు పశువుల ఆరోగ్య తనిఖీలు ఆధునిక శాస్త్రీయ యాజమాన్య పద్ధతులపై అవగాహన అలాగే లింగ స్టోరేజ్ వినియోగంపై రైతులకు మార్గదర్శనం ఇవ్వడం వంటివి నిర్వహించారు. ఈ సందర్భంగా పుంగనూరు సహాయ సంచాలకులు మనోహర్ రైతులకు ఏడాదికి ఒక దూడ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. లింగ స్టోరేజ్ సెవన్ రూ 150 లకే ప్రభుత్వం రైతులకు అవకాశం కల్పించిందని దీని ద్వారా 95% లేగా ఆడదోడలు మాత్రమే పుట్టే అవకాశం ఉంది. అని పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే దూడల్లో నటల నివారణ మందు ప్రాముఖ్యతను వివరించారు. ఉచితంగా నట్టాల నివారణ మందును తాగించడం జరిగింది. పశు వుల్లో బాహ్య పరాన జీవుల నిర్మూలనకు బ్యూ టాక్స్ స్ప్రే చేయడం జరిగింది. అనంతరం గర్భకోశ పరీక్షలు పశువుల్లో చేసే ఉచితంగా మినరల్ మిక్చర్ ప్యాకెట్లను రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి పవన్ కుమార్ ,అనూష, గోవర్ధన్ ,రెడ్డి ప్రసాద్, సురేంద్ర, పాడి రైతులు పాల్గొన్నారు.

# ఓర్వకల్ మండలం ఏపీఐఐసీలో భూములు కోల్పోయిన రైతుల బోరుబావులకు 4 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి

### నష్టపరిహారం రాక మిగిలిపోయిన రైతులందరికీ తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి



**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 11, ( రిపబ్లిక్ న్యూస్)**
గురువారం,ఓర్వకల్ మండలం మీది వేముల గ్రామ రైతులతో కలిసి భూ నిర్వాసితుల కమిటీ ఆధ్వర్యంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా బి నాగన్న మాట్లాడుతూ ఏపీఐఐసీలో భూములు కోల్పోయిన రైతులకు బోరుబావులకు అతి తక్కువ నష్టపరిహారం 20 వేలు మొదలుకొని 1లక్ష 20 వేల దాకా ప్రతిపాదనలు పంపారని ఇది రైతులకు అన్యాయం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు గత అనేక సంవత్సరాలుగా వారి పెద్దల కాలం నాటి నుండి బోరుబావులు తొవ్వుకొని రెండు పంటలు పండిస్తూ జీవనం కొనసాగిస్తున్నారని వారికి ఈ భూములు పోతే వారి జీవనాధారమే కోల్పోతారని అలాంటి వెనకబడిన దళిత ఇతర రైతులకు తక్కువ నష్టపరిహారం ప్రతిపాదనలు పంపడం సరైన పద్ధతి కాదని విమర్శించారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బోరుబావులకు ఒక్కో రైతుకు కనీసం 4 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ఇంకా మిగిలిపోయిన రైతుల భూములకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు అనంతరం ఆర్డీవో స్పందించి మీరు ఇచ్చిన అర్జీలపై విచారిస్తానని రైతులకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల కమిటీ గ్రామ నాయకులు రవికుమార్,ఎల్లయ్య,స్వాములు, దస్తగిరి,అయ్యన్న,సుబ్బమ్మ, నారాయణ తదితరులు పాల్గొన్నారు

# నన్నూరు టిడిపి నేత సీనియర్ నాయకుడు కాజా మియా తల్లినిపరామర్శించిన పాణ్యం ఎమ్మెల్యే



**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 11, ( రిపబ్లిక్ న్యూస్)**
గురువారం రోజు,ఓర్వకల్లు మండలంలోని నన్నూరు గ్రామానికి చెందిన టీడీపీ మైనారిటీ సీనియర్ నాయకులు ఖాజా మియా తల్లి షేక్ మక్బూల్ బీ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గురువారం వారి నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. మక్బూల్ బీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆమెకు ధైర్యం చెప్పారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామిని

# సత్కరించిన నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం

**నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయం సందర్శించిన చైర్మన్ నారాయణస్వామి.**

**విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తాం: నారాయణస్వామి**

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 11,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయం సందర్శించిన సందర్భంగా సంఘం తరఫున గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు రమణయ్య, ప్రధాన కార్యదర్శి రామలింగం నారాయణ స్వామిని శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రకటించారని, వారి అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి కొనసాగిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే దివ్యాంగుల పెన్షన్ 3000 నుండి దేశంలో మరెక్కడ లేని విధంగా 6000 కు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందని నారాయణస్వామి అన్నారు. డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా కు కలిపి దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం కర్నూలులో కొనసాగుతుందని, నంద్యాల జిల్లాకు దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం ఏర్పాటు చేసి అధికారులను నియమించినట్లయితే జిల్లాలోని దివ్యాంగులకు అభివృద్ధి పథకాలను అమలు చేయడానికి అవకాశం మెరుగవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య లతో పాటు, సంఘం కార్యదర్శి రామలింగం, కార్యవర్గ సభ్యుడు రంగ స్వామి, కార్యాలయ కార్యదర్శి మధు పాల్గొన్నారు.

# పీఎం విశ్వకర్మ యోజనపై అవగాహన

## - నంద్యాలలో ఎం.ఎస్.ఎం.ఈ ఆధ్వర్యంలో ఒకరోజు సదస్సు






**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 11,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల ఇండస్ట్రీస్ ఆఫీస్‌లో ఎం.ఎస్.ఎం.ఈ వారి ఆధ్వర్యంలో పీఎం విశ్వకర్మ యోజనపై ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. పీఎం విశ్వకర్మ యోజన ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్రోగ్రాం యొక్క ప్రయోజనాలను మరింతగా వివరించేందుకు, వారిని ప్రోత్సహించేందుకు ఈ సదస్సు ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో పీఎం విశ్వకర్మ యోజన శిక్షణను పూర్తిచేసుకున్న అనేక మంది అభ్యర్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎం.ఎస్.ఎం.ఈ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ వీరయ్య గారు, పీఎం విశ్వకర్మ యోజన యొక్క ముఖ్య లక్ష్యాలు, లభ్యమయ్యే ప్రయోజనాలు, శిక్షణ పొందిన వారికి అందించే కిట్లు మరియు రుణ సౌకర్యాల గురించి వివరించారు.

శ్రీ వీరయ్య గారు మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ యోజన కింద కళాకారులు, పరంపర ఇతర వృత్తులలో నిపుణులు, టెక్నికల్ నైపుణ్యం కలిగిన వ్యక్తులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక శిక్షణ, టూల్ కిట్ మరియు తక్కువ వడ్డీ రుణ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ఈ అవకాశాలను పూర్తిగా వినియోగించుకొని స్వయం ఉపాధిని అభివృద్ధి చేసుకోవాలి" అని తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, నిపుణులు అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా శిక్షణ అనంతరం లభించే రుణ సౌకర్యాల వినియోగం, మార్కెట్ అవకాశాలు, వ్యాపార విస్తరణ, ఉత్పత్తుల నాణ్యతను మెరుగుపరచే మార్గాలు వంటి అంశాలపై చర్చించారు. ఈ సదస్సులో ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ శ్రీ మహబూబ్ బాషా గారు, సి.ఎం.ఎం. శ్రీ భాస్కర్ రెడ్డి గారు, జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ అధికారి శ్రీ ఎం.ఎన్.వి. రాజు గారు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి గారు, సక్సెస్ఫుల్ పారిశ్రామికవేత్త శ్రీ హరినాథ్ గారు తదితరులు పాల్గొన్నారు. అభ్యర్థులను ఉత్సాహపరిచేలా, వారి ప్రతిభను గుర్తించేలా ఈ అవగాహన సదస్సు ఉపయోగపడిందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.

# "సురూర్ ఎ ఉర్దూ మహోత్సవ్ " పోస్టర్ల ఆవిష్కరణ

**ఉర్దూ అకాడమీ" స్వర్ణోత్సవ " పోస్టర్ ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**స్వర్ణోత్సవ వేడుకల వివరాలను సీఎంకు తెలిపిన మైనారిటీ మంత్రి ఫరూక్**

**అమరావతి డిసెంబర్ 11,( రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ ఆవిర్భవించి 50 సంవత్సరాలైన సందర్భంగా నిర్వహిస్తున్న స్వర్ణోత్సవ వేడుకలకు సంబంధించిన ప్రచార పోస్టర్లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం రాత్రి ఆవిష్కరించారు. మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంకు విచ్చేసిన ముఖ్యమంత్రిని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూఖ్ షుబ్లీ కలిశారు. ఉర్దూ అకాడమీ ఏర్పడి 50 సంవత్సరాలు అయిన సందర్భాన్ని పురస్కరించుకొని




సురూర్ ఎ ఉర్దూ మహోత్సవ్ పేరుతో నిర్వహిస్తున్న వారోత్సవ కార్యక్రమాల వివరాలను సీఎంకు మంత్రి ఫరూక్ వివరించారు. ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వారోత్సవాలు నిర్వహించి ఉర్దూ భాషాభివృద్ధికి, ఉర్దూను ద్వితీయ భాషగా మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రణాళికా బద్ధమైన చర్యలను ప్రజలకు వివరించేందుకు వారోత్సవ నిర్వహణ ఏర్పాట్లు చేయడం జరిగిందని మంత్రి ఫరూక్, ఉర్దూ అకాడమీ చైర్మన్ షుబ్లీ ముఖ్యమంత్రికి వివరించారు. స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని మంత్రి ఫరూక్, ఉర్దూ అకాడమీ చైర్మన్ షుబ్లీ కి సీఎం చంద్రబాబు సూచించారు.

## నంద్యాల పరిపాలనకు రాష్ట్ర స్థాయి గుర్తింపు..

# కలెక్టర్‌కు 4వ ర్యాంక్.



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 11,(రిపబ్లిక్ న్యూస్)** నంద్యాల జిల్లా పరిపాలన రాష్ట్రస్థాయి గుర్తింపును అందుకుంది. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా చేపట్టిన పరిపాలనా చర్యలు, ఫైళ్ల క్లియరెన్స్‌లో చూపుతున్న వేగం, ప్రజా సేవలో వినూత్న విధానాలు రాష్ట్ర ప్రభుత్వ దృష్టిని ఆకర్షించాయి. కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి మొత్తం 1,324 ఫైల్స్ స్వీకరించగా వాటిలో 1,169 ఫైల్స్‌ను వేగంగా, పారదర్శకంగా క్లియర్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారాన్ని ప్రాధాన్యతగా తీసుకుని ప్రతి అంశాన్ని స్వయంగా పర్యవేక్షించడం ద్వారా పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేశారు.

ఈ సమగ్ర పనితీరును పరిగణనలోకి తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నంద్యాల జిల్లాకు రాష్ట్రంలో 4వ ర్యాంక్ కేటాయించారు. తొలి మూడు స్థానాల్లో కృష్ణా, నెల్లూరు, విజయనగరం జిల్లాలు నిలిచాయి. ఫీల్డ్ పర్యటనలు, శాఖలతో సమన్వయం, ఫైళ్ల డిస్పోజల్ వేగంఈ మూడు విభాగాల్లో కలెక్టర్ రాజకుమారి గణియా అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు అధికారులు పేర్కొన్నారు. నంద్యాల జిల్లాకు లభించిన ఈ ర్యాంక్ పరిపాలనలో కొత్త ప్రమాణాలు సృష్టించినట్టే.

# జిల్లా సర్వీసుల మెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 11,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సర్వీసుల మెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం ఏపీ సచివాలయం లోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజా సానుకూల అవగాహన పెంపు, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్లోడ్స్, జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కు సంబంధించిన సంసిద్ధత, సేవల విజిబిలిటీ వంటి పలు కీలక అంశాలపై సమీక్ష జరిగింది. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రామునాయక్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలపై ప్రజల అభిప్రాయాన్ని మెరుగుపరచే దిశగా నంద్యాల జిల్లా అన్ని పారామీటర్లలో రాష్ట్రంలో టాప్ టెన్ లో నిలిపేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. సేవల నాణ్యత, ప్రజలకు అందుతున్న ఫలితాలు, ఫిర్యాదుల పరిష్కారం, పారదర్శక వ్యవస్థ వంటి అంశాల్లో ఏ పారామీటర్‌లోనూ జిల్లా దిగువ స్థానంలో లేకుండా సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూచించిన మార్గదర్శకాలను జిల్లా స్థాయిలో అధికారులు కట్టుబడి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి శాఖ ప్రజలకు చేరువ కావాలనీ, వారి సమస్యలు తక్షణమే పరిష్కరించే విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అంతేకాక, ఉత్తమ ప్రాక్టీసుల ఆధారంగా జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి చర్యలను విజయగాధల రూపంలో రూపొందించే పనిపై శాఖాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచే విధంగా మంచి పద్ధతులను ప్రదర్శిస్తూ, ప్రజలకు ఉపయోగకరమైన సేవలను మరింత ప్రభావవంతంగా అమలు చేయాలని సూచించారు. జిల్లా ప్రజలకు మెరుగైన సేవల అందుబాటు కల్పించేందుకు అందరూ సమన్వయంతో, కట్టుదిట్టంగా పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# అటవీ ప్రాంతంలో డ్రోన్ల తో పరిశీలన

**అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా**



**అనంతపురం క్రైమ్, డిసెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** ఆత్మకూరు మండలంలోని సనప, మదిగుబ్బ, పంపనూరు, వడ్డుపల్లి గ్రామాల పరిసర అటవీ ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేసేందుకు పోలీసు శాఖ ప్రత్యేక డ్రోన్ పర్యవేక్షణ నిర్వహించారు. అటవీ ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అక్రమ కార్యకలాపాలు, మరియు ప్రజా భద్రతకు విఘాతం కలిగించే పరిస్థితులను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ఈ డ్రోన్ ఆపరేషన్‌ను చేపట్టినట్లు ఆత్మకూరు పోలీసులు తెలిపారు. డ్రోన్ ద్వారా అటవీ ప్రాంతంలోని భౌగోళిక పరిస్థితులు, మార్గాలు, చెరువులు, మరియు అనుమానాస్పదగా కనిపించే చలనాలను రికార్డు చేశారు. పోలీసు అధికారుల సమాచారం ప్రకారం, ఇటువంటి డ్రోన్ పర్యవేక్షణలు తరచుగా నిర్వహించడం ద్వారా మండలంలో నేర కార్యకలాపాలను అరికట్టడంలో పెద్దగా ఉపయోగపడుతుందని, ప్రజలు ఎటువంటి అనుమానాస్పద చలనం గమనించినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని పోలీసులు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది, మరియు సాంకేతిక బృందాల సభ్యులు పాల్గొన్నారు.

# కల్లూరు 3.29 కోట్లు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన పాణ్యం ఎమ్మెల్యే





**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 11, ( రిపబ్లిక్ న్యూస్)** గురువారం రోజు,కల్లూరు అర్బన్ 34 వ వార్డ్ నిర్మల్ నగర్, కృష్ణ రెడ్డి నగర్, బృందావన్ నగర్, గణేష్ నగర్ లలో మరియు 36 వార్డ్ రిలయన్స్ మార్ట్ కోడుమూరు రోడ్ నుండి రిచ్ మండ్ విల్లాస్ వరకు, పెద్దపాడు,అయ్యవారి నాగలాపురం లలో రూ 3.29 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులలో భాగంగ బీటీ రోడ్డు,సీసీ రోడ్లు,సీసీ డ్రెయిన్లు, కల్వర్టు,%WBM% రోడ్ల కు భూమి పూజ కార్యక్రమం లో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారుఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి,శ్రీశైలం దేవస్థానం బోర్డు మెంబర్ శివమ్మ,ఏపీ ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ రామ గిడ్డయ్య, సొసైటీ చైర్మన్ పర్ల శేఖర్,నియోజకవర్గంతెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, క్లస్టర్ ఇంచార్జీ లోకేశ్వర రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్,మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎన్వీ రామకృష్ణ,టీడీపీ మహిళా నాయకురాలు శైలజ యాదవ్, రాములమ్మ, కేతురు మధు,కురువ ధనుంజయ,నాగరాజు, భాస్కర్ గౌడ్,సల్కాపురం దేవేందర్ రెడ్డి, నెర్వాడ మధు సుధన్ రెడ్డి,మరియు మున్సిపల్ అధికారులు సచివాలయం ఉద్యోగులు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### నన్నూరు టిడిపి మైనారిటీ కార్యకర్త తల్లికి నివాళులు అర్పించిన పాణ్యం ఎమ్మెల్యే

**ఓర్వకల్లు ప్రతినిధి, డిసెంబర్ 11, ( రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామం గురువారం టీడీపీ మైనారిటీ కార్యకర్త సర్కార్ తల్లి షేక్ శాలి బి మృతి చెందడం తో ఆమె పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి ప్రాఘడ సానుభూతి తెలియజేసిన మీ కుటుంబానికి తెలుగుదేశంపార్టీ ఎప్పుడు మీ కుటుంబానికిఅండగా ఉంటుందని చెప్పారు పాణ్యంఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# ప్రజా సేవకోసం సర్పంచ్ బరిలో నిలిచిన సామాజిక సేవకుడు సుద్దాల కొండయ్య



**రాయికల్ పట్టణం డిసెంబర్ 11, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో సుద్దాల కొండయ్య గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాడు ఇతనికి నిస్వార్థ పరుడిగా సామాజిక సేవకుడిగా ప్రజా సేవకోసం బ్రహ్మచారిలాగే ఉండి గ్రామ ప్రజల కష్టసుకాలలో అందరికి అండగా ఉంటూ గతంలో వార్డ్ మెంబరుగా గెలిచి నిస్వార్థంగా వార్డులోని సమస్యలను తన సొంత డబ్బులతో తీర్చి కరోనా సమయంలో ఎందరో పేదలకు ఆర్థిక సహాయం మరియు అవసరం అయిన నిత్యావసరాల సరుకులను ఉచితంగా అందించిన సుద్దాల కొండయ్య ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల బరిలో నిలవడంతో వారి మీద అభిమానం ఉన్న మహిళలు యువకులు గ్రామ పెద్దలు అందరూ కొండయ్య గారి పక్షాన నిస్వార్థంగా ప్రచారంలో పాల్గొని కొండయకు ఓటువేయాలని కోరుతున్నారు..

# బీసీ రిజర్వేషన్ పై పార్లమెంట్లో చర్చించాలి

## మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి -బీసీ నేత ఎంపీ, ఆర్ కృష్ణయ్య గళం విప్పాలి

**రాయికల్ పట్టణం డిసెంబర్11, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా కేంద్రం ఇందిరాభవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు రిజర్వేషన్ అమలు కోసం కృషి చేయాలని అన్నారు
రిజర్వేషన్ 9వ షెడ్యూల్ లో చేర్చితేనే 42 శాతం రిజర్వేషన్ అమలు సాధ్యం అని తెలిపారు రిజర్వేషన్లు స్థానిక సంస్థలకేపరిమితంకాదు,విద్యా,ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలులో ఉండాలని,అన్నారు 50 శాతంరిజర్వేషన్ పరిమితి తొల గించేలాచర్యలు చేపట్టాలని అన్నారు రాహుల్ గాంధీ,ఆలోచనతో 42శాతంరిజర్వేషన్ తెరపైకి తీసుకువచ్చారన్నారు,అన్ని రాజకీయ పార్టీలు 42శాతం రిజర్వేషన్ కు అనుకూలం గా ఉంటుందన్నారు42 శాతం రిజర్వేషన్ అమలు కోసం 9వ షెడ్యూల్ లో చేర్చాలని అన్నారు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం మాదిరిగానే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయవలసి వస్తుందని అన్నరు
, గ్రామపంచాయతీలకు ఎన్నికలునిర్వహించకపోవడంతో




కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చేనిధులు పొందలేకపోతున్నామన్నారు సామాజికంగా వెనకబాటు తనానికి గురి అవుతున్న బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే విధంగా చూడాలన్నారు.అన్ని రాజకీయ పార్టీలు 42 శాతం రిజర్వేషన్ అమలుకు అనుకూలమని, చెబుతున్న నేపథ్యంలో రిజర్వేషన్లు అచరణలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేయాలని తెలిపారుబలహీన వర్గాల తరపున ఆర్ .కృష్ణయ్య చేస్తున్నపోరాటంఅభినందనీయం అన్నారు
అన్ని రాజకీయ పార్టీలను సమన్వయ పరిచి, లోకసభ, రాజ్యసభలో చర్చించే అంశంగా లేవనెత్తేలా,ఆర్ కృష్ణయ్య చొరవ తీసుకోవాలనివిజ్ఞప్తిచేస్తున్నాన్నరుబలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ స్థానిక సంస్థల కి పరిమితమైంది కాదన్నారుశీతాకాల పార్లమెంటుసమావేశాల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం చొరవ తీసుకోవాలని అన్నారు బలహీన వర్గాల జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం,అన్ని రాజకీయ పార్టీలపైబాధ్యతఉన్నదన్నారు.స్వర్గీయ మాజీప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ,పాలనా కాలంలోకేంద్రం నుండినేరుగాగ్రామపంచాయతీలకు నిధులు అందేలా చర్యలు చేపట్టారన్నారుఈ సమావేశంలో టి.పి.సి.సి. రాష్ట్ర కార్యదర్శి బండ శంకర్, పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లేపల్లి దుర్గయ్య మాజీ కౌన్సిలర్లు ఎలిగేటి నరసయ్య, అబ్దుల్ బారి, పుప్పాల అశోక్ కుమార్, మాజీ సర్పంచ్ చందా రాధా కిషన్ రావు, తో పాటు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# జగిత్యాల జిల్లాకు కాంగ్రెస్ ఇంచార్జిగా మిట్టపల్లి వెంకటేష్




**రాయికల్ పట్టణం డిసెంబర్11, ( రిపబ్లిక్ న్యూస్ )**
జగిత్యాల జిల్లాకు మిట్టపల్లి వెంకటేష్ జిల్లా ఇన్చార్జిగా నియమించారు ఇతను మంచిర్యాల్ జగిత్యా ల్, పెద్దపల్లి జనగాం భూపాల్ పల్లి లకు ఇంచార్జిగా పని పనిచేస్తారు రాష్ట్రలో యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేసే ఉద్దేశంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఇంఛార్జీలను నియమించిన క్రమంలో జగిత్యాల జిల్లాకు ఇంచార్జిగా నూతనంగా నియమితులైన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అన్న మిట్టపల్లి వెంకటేష్ కు జిల్లా యువజన కాంగ్రెస్ శుభాకాంక్షలు తెలిపారు

# అఖండ-2"త్రిశూలాన్ని" సూక్ష్మ రూపంలో తయారుచేసిన ఇల్లెందుల నాగేందర్

**త్రిశూలాన్ని సినిమా హీరో బాలకృష్ణకు బహుకరిస్తా :ఇల్లెందులనాగేందర్**



**రాయికల్ పట్టణం డిసెంబర్ 11, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం కు చెందిన సూక్ష్మ కళాకారుడైన ఇల్లందుల నాగేందర్ గోల్డ్ స్మిత్ తాను స్వయంగా తయారు చేసిన పంచ లోహాలతో తయారుచేసిన త్రిశూలం నందమూరి బాలకృష్ణ హీరోకు వీరాభిమానుడు తన అభిమానా నటుడు అఖండ టు సినిమా విడుదల అవుతున్న సందర్భంగా 13 గ్రాముల పంచలోహాలతో ఐదు ఇంచుల త్రిశూలంకు జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ శ్రీ చెన్నకేశవ నాథ స్వామి ఆలయం లో అభిషేకం, పూజలు చేయడం జరిగింది నాగేందర్ తాను స్వయంగా నందమూరి బాలకృష్ణ కు ఈ త్రిశూలాన్ని బహుకరించనున్నాడు ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మచ్చ శ్రీధర్ మాజీ మునిసిపల్ కోఆప్షన్ నెంబర్ పిప్పోజి మహేందర్ బాబు బూర్ల గంగన్న బత్తిని నిరంజన్ ఆలయ అర్చకులు సతీష్ శర్మ ఇల్లెందుల నాగేందర్ ఇల్లేందులా గంగాదర్ పాల్గొన్నారుఈ సందర్భంగా పట్టణ మాజీ సర్పంచ్ ఎద్దండి భూమా రెడ్డి మాజీ సింగల్ విండో అధ్యక్షులు గన్నవరం ప్రభాకర్ సింగల్ విండో అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి గట్టు లక్ష్మి నర్సయ్య సురకంటి రాజారెడ్డి ఎలేటి తిరుపతి రెడ్డి రాము బత్తిని బాబు గట్టి పెల్లి నరేష్ కుమార్ ఎలిగేటి అనిల్ లు నాగేందర్ ను అభినందించారు



### రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో

# పోస్టల్ బ్యాలెట్ కేంద్రము ఏర్పాటు

**-మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి వెల్లడి**



**రాయికల్ పట్టణం డిసెంబర్ 11, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ రెండో విడత ఎలక్షన్ లో భాగంగా ఉద్యోగ ఉపాధ్యా యులు ఓటు హక్కు వినిగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో చిరంజీవి తెలిపారు ప్రతిరోజు ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాల నుండి సాయంత్రం ఐదు ముప్పై నిమిషాల వరకు ఓటు హక్కు వినియోగించవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి వేణుమాధవ్, వివో గాజింగి రాజేశం జూనియర్ అసిస్టెంట్ నరసయ్య లు పాల్గొన్నారు

### రాయికల్ పట్టణంలో

# కొమరవెల్లి మల్లన్న జాతర

**రాయికల్ పట్టణం డిసెంబర్ 11.( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం మల్లన్న గుడిలో మల్లన్న జాతర ఉత్సవాలు ప్రారంభించడం జరుగుతుంది తేదీ :13 శనివారం మైల పోగులు14. ఆదివారం రోజున పట్నాలు, కళ్యాణం, బోనాలు తేదీ 15సోమవారం నాగవెల్లి, బోనాలు, అగ్నిగుండం, మరియు భక్తులకు మహా అన్న ప్రసాదం కలదు కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు తెలిపారు, భక్తులు ధన ధాన్య వస్తు రూపేనా సహకరించాలనుకునేవారు మన శివాలయం ఫోన్ పే లేదా గూగుల్ పే నెంబర్ 9550202303 కు పంపగలరని లేదా ఆలయ నిర్వాహకులకు సంప్రదించగలరని తెలియజేశారు ఇట్టి కొమురవెల్లి మల్లన్న స్వామి జాతరకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము



### ముస్లాపూర్ గ్రామంలో టిఆర్ఎస్ అభ్యర్థి

# పడిగే జ్యోతి ఘనవిజయం.



**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 11( రిపబ్లిక్ న్యూస్)**
ఆందోల్ నియోజకవర్గం అల్లాదుర్గం మండలంలోని ముస్లాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి పడిగే జ్యోతి 225 ఓట్లతో సర్పంచిగా ఘనవిజయం 225మెజార్టి సాధించింది.
గ్రామ ప్రజలు నన్ను ఆదరించి నన్ను గెలిపించినందుకు మీకు రుణపడి ఉండి మీ సేవలో ముందుంటానని పడిగజ్యోతి అన్నారు. నన్ను గెలిపించిన ప్రతి కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చిన మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అని పడిగె జ్యోతి అన్నారు.

# నాన్ బెయిలబుల్ వారంటే అబద్ధం : కొండా సురేఖ



హైదరాబాద్,**డిసెంబర్ 11,( రిపబ్లిక్ న్యూస్):**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువు నష్టం దావా కేసులో నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయినట్లు తనపై జరుగుతున్న ప్రచారంపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పందించారు. కొన్ని పత్రికలు, ఛానళ్లు, వెబ్ సైట్లలో తనకు కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్లు వార్తలు వస్తున్నాయన్నారు. ఈ వార్తలు పూర్తిగా అవాస్తవం అని ఆమె గురువారం హదరాబాద్‌లో స్పష్టం చేశారు. ఈ కేసులో తదుపరి విచారణ.. ఫిబ్రవరి 5వ తేదీన ఉందన్నారు. ఆ రోజు జరిగే విచారణకు హాజరుకావాలని కోర్టు తనకు స్పష్టం చేసిందన్నారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ విజ్ఞప్తి చేశారు.

### సమస్యల వాలయములో చెర్ల కొండాపూర్

# సర్పంచ్ను ఎన్నుకోవడంల తప్పని తిప్పలు!!







**రాయికల్ పట్టణం డిసెంబర్ 11,( రిపబ్లిక్ న్యూస్):**జగత్యాల జిల్లా రాయికల్ మండలం చేర్ల కొండాపూర్ నుండి పల్లె వరకు అన్ని ఇండ్లు ఏర్పాటు చేసి అభివృద్ధి కేవలం హనుమండ్ల గుడి వద్దకే ఉన్న ఇండ్లను పల్లె వరకు పెంచాలని కొండాపూర్ స్కూల్ నుండి ఇటిక్యాల బైపాస్ రోడ్డు కామన్ వరకు డాంబర్ రోడ్డుపై మళ్ళీ డంబార్ రోడ్డు సౌకర్యం ఏర్పాటు చెరువు కట్ట మీదుగా రాయికాల్ వరకు సిమెంట్ రోడ్ ఏర్పాటు గల్ఫ్ వారి సహాయంతో గ్రామంలో సౌకర్యాలు ఏర్పాటు స్మశానములో బోర్ వెయ్యడం స్థానాల గదులు ఏర్పాటు చేయడం పల్లె దగ్గరి నుండి స్మశాన వాటిక వరకు విద్యుత్ స్తంభాలు మరియు కరెంటు లైన్ ఏర్పాటు స్కూల్ వద్ద నుండి స్మశాన వరకు విద్యుత్ స్తంభాలు మరియు వీధి దీపాలు ఏర్పాటు రాయికల్ నుండి బస్సు కొండాపూర్ వరకు ఏర్పాటు గ్రామము లో మురికి కాలువలు సిమెంట్ రోడ్లు ఏర్పాటు గ్రామ ప్రజలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రత పెంచలి ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్ రూమ్ ఏర్పాటు పిల్లలకు డిజిటల్ లెర్నింగ్ కు అవకాశం గ్రామంలోని పిల్లలకు క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేసి ప్రోత్సహించలి ఒంటరి మహిళాలకు వృద్ధులకు బీడీలు చేసె వారికి పింఛన్లు ఇప్పించ్చాలి అని ప్రజలు కోరుతున్నారు వారికే ఓటు వేసి గెలిపిస్తామని ప్రజలు అంటున్నారు

### గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ క్రాంతి కిరణ్ గారి ఆదేశంతో ఆందోల్ మండలం లో BRS పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను కలసి పరిస్థితులను సమీక్షించిన AMC మాజీ చైర్మెన్ డి బి నాగభూషణం

**ఆందోల్ ప్రతినిధిడిసెంబర్ 11( రిపబ్లిక్ న్యూస్)**
BRS నాయకులు చాపల వెంకటేశం బిర్ల శంకర్, రఫిక్ అహమద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ BRS పార్టీ అభ్యర్థులకు గెలిచే అవకాశం ఎక్కువ వుంది మండలం లో అత్యధిక గ్రామ పంచాయితీలను BRS పార్టీ కైవసం చేసుకుంటుంది



# ఘనంగా వాజ్పేయి విగ్రహావిష్కరణ

**ముఖ్య అతిథులుగా హాజరైన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, మంత్రి సత్య కుమార్, ఎమ్మెల్యేలు**

**సంస్కృతి సేవాసమితి సహకారంతో విద్యార్థిని విద్యార్థులకు 1098 సైకిళ్ళు పంపిణీ -భారీ ఎత్తున హాజరైన ప్రజానీకం.**

**కూటమిలో మిన్నుముట్టిన ఐక్యత రాగం -కూటమి శ్రేణుల్లో ఆనందోత్సవాలు**








**శ్రీ సత్యసాయి ప్రతినిధి, డిసెంబర్ 11,(రిపబ్లిక్ న్యూస్):**
అటల్ – మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా పట్టు కేంద్రమైన ధర్మవరం పట్టణంలో మాజీ ప్రధానమంత్రి భారతరత్న దివంగత అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహ ఆవష్కరణచేపట్టారు. ఈ సభ బిజెపి టిడిపి జనసేన ఐక్యంగా ముందుకు రావడంతో సభ గ్రాండ్ సక్సెస్ కావడం పట్ల కూటమి శ్రేణుల్లో ఆనందోత్సవాలు వెల్లి వెల్లి విరిసాయి. ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సారథ్యంలో వాజ్పాయి శత జయంతోత్సవాలను పురస్కరించుకొని 11 తేదీ నుంచి 5 తేదీ వరకు సుపరిపాలన యాత్రలు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆధ్వర్యంలో రథయాత్ర చేపట్టారు. అందులో భాగంగా ఈ రథయాత్ర ధర్మవరం పట్టణముంచే ప్రారంభించడమే కాకుండా మొదటిసారిగా వాజ్పేయి విగ్రహాన్ని ధర్మవరంలోని కాలేజీ సర్కిల్ నందు గురువారం అటహాసంగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ఆవిష్కరింపజేశారు.

**ముఖ్యఅతిథిగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి**
అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహావిష్కరణకు మంత్రి సత్య కుమార్ యాదవ్ సన్నిహితులు వాజ్పేయి పుట్టిన గడ్డ మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు సిద్దార రెడ్డి, ఎంఎస్ రాజు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన నాయకులు మధుసూదన్ రెడ్డి, తో పాటు పలువురు కూటమి నాయకులు హాజరయ్యారు. భారీఎత్తున హాజరైన అభిమానులు కార్యకర్తలు ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

మంత్రి సత్య కుమార్ యాదవ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులుగా అందించి అద్భుత పాలనకు కారకుడైన వాజ్పేయి విగ్రహాన్ని ధర్మవరంలో ఏర్పాటు చేయటంతో ఈ విగ్రహాన్ని తిలకించడానికి భారీ ఎత్తున అభిమానులు బిజెపి నాయకులు కార్యకర్తలు కూటమినాయకులు వేలాదిమంది తరలి రావడంతో పట్టు కేంద్రం అభిమానులతో పులకించిపోయింది. విగ్రహావిష్కరణకు చేరుకున్న ప్రజలకు ఎటువంటి ఆటంకాలు జరగకుండా అటు పోలీసు యంత్రాంగం, బిజెపి నాయకులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్, కుమార్తె సంస్కృతి స్వచ్ఛంద సంస్థ పేరుతో పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు1098 సైకిళ్ళు ను హై స్కూల్ మైదానం నందు ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రధాన మంత్రి యోజన పథకం కింద గృహ నిర్మాణాల పత్రాలను అందజేశారు. అంతకుమునుపు నృత్య కళాకారుడు బాబు బాలాజీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కూచిపూడి భరతనాట్యం పలువురినీ ఆకట్టుకుంది.

**కూటమి శ్రేణుల్లో విరిసిన ఆనంద హేల**
అటల్ మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా గురువారం ధర్మవరం పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన అటల్ బిహారీ వాజ్పాయ్ విగ్రహావిష్కరణలో కూటమి ప్రభుత్వంలోని తెలుగుదేశం, జనసేన నాయకులు సంపూర్ణ సహాయ సహకారాలు అందించడంతోపాటు అధినాయకులు సైతం ఐక్యతలో ముందు ఉండడం పట్ల ఆయా పార్టీల శ్రేణుల్లో ఉత్సాహం మిన్నంటింది. దీంతో కూటమి నాయకుల్లో భవిష్యత్తులో ఈ స్నేహం ఇలాగే కొనసాగి వైసీపీ కి సమాధి కట్టాలని పలువురు పేర్కొనడం విశేషం.




ఇందులో బాగంగా హరీష్ బాబు, వంశీకృష్ణ, రమేష్ నాయుడు, తదితరులు స్థానిక మాజీ ఎమ్మెల్యే, కేతిరెడ్డి అవినీతి, అక్రమాలు, భూకబ్జాలు పై ప్రస్తావించగా సభికుల నుంచి చప్పట్లతో మారు మోగాయి.

# భారతదేశ గర్వించదగ్గ వ్యక్తి వాజ్పాయ్

**సంధి లేదా సమరమే ఆయన సిద్ధాంతం**

**నదుల అనుసంధానం గురించి మాట్లాడిన మొదటి వ్యక్తి వాజ్పాయ్**

**ధర్మవరంలోనే మొట్టమొదటిగా విగ్రహం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది**

**ఎమ్మెల్యేలు, నాయకులు**



**శ్రీ సత్యసాయి ప్రతినిధి,డిసెంబర్ 11,(రిపబ్లిక్ న్యూస్):**
ఒక ఐడియా జీవితాన్ని మార్చినట్లు అటల్ ఆలోచన దేశానికి దశ దిశగా మార్చేశారని జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. భారతదేశానికి గర్వించదగ్గ వ్యక్తి వాజ్పాయ్ అని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, దేశానికి అంకితభావంతో పనిచేసిన వ్యక్తి వాజ్పేయి అంటూ ఎమ్మెల్యే సింధూర రెడ్డి పేర్కొన్నారు. గురువారం వాజ్పాయ్ శతదేదోత్సవాలను పురస్కరించుకొని ధర్మవరం పట్టణంలోని కాలేజీ సర్కిల్ నందు కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, మంత్రి సత్య కుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తో పాటు బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, ఎమ్మెల్యేలు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన నాయకులు వరుణ్, మధుసూదన్ రెడ్డి, హరీష్ బాబు, బిజెపి రాష్ట్ర నాయకులు రమేష్ నాయుడు, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, టిడిపి నాయకులు ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, సందా రాఘవ,మహేష్ చౌదరి, బిజెపి నాయకులు అంగజాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## సంధి, లేదా సమరమే ఆయన ఆయుధం

**మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు**



భారతదేశ గర్వించదగ్గ వ్యక్తి బిహారీ వాజ్పేయి అని ఆయన సిద్ధాంతాలు భావితరాలకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బిజెపి పార్టీని ఏర్పాటు చేసి దేశానికి బిజెపి ప్రభుత్వాన్ని తీసుకొచ్చిన సమర్థుడు అన్నారు. వాజ్పాయి రాజకీయ రంగంలోనే కాకుండా మంచి వాగ్దాటి అని దేశభక్తి కలిగిన వ్యక్తి అన్నారు. పాకిస్తాన్ కు బస్సు సౌకర్యం కల్పించిన వ్యక్తిగా పలువురి మన్ననలు పొందారున్నారు. వాజ్పాయి చంద్రబాబు అనుబంధం ఎంతో ఘాడమైనది పవిత్రమైనదన్నారు. సంధి సమరమే ఆయన నినాదం అన్నారు.

## వాజ్పాయ్ ఆలోచన ఎంతో గొప్పది ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి



ఒక ఐడియా జీవితాన్నే మార్చేసినట్లు అటల్ బిహారి వాజ్పేయి ఆలోచన దేశానికి దశ దిశనే మార్చేసిందని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఇదే జిల్లాలో సూపర్ సిక్స్ కూటమి ప్రభుత్వం నిర్వహించిన అతిపెద్ద సభ అన్నారు. ధర్మవరంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అంటేనే భూ కబ్జాలకు దోపిడీలు దౌర్జన్యాలకు కేరాఫ్ గా పిలుస్తున్నారని ఆయన ఆరోపించారు.కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే ప్రధాన ధ్యేయగా పనిచేస్తుందన్నారు. అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతోత్సవాలు ఆంధ్రాలో 25 ప్రాంతాలలో ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు.

## అంకితభావంతో పనిచేసిన వ్యక్తి వాజ్పాయ్ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



భారతదేశ కోసం అంకితభావంతో పనిచేసి ఎందరో మన్ననలు పొందిన మహనీయుడు వాజ్పేయి అది పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. భారతదేశాన్ని న్యూక్లియర్ స్టేటస్ గా తీసుకొచ్చారని ఆమె పేర్కొన్నారు. గోవా విముక్తి కోసం ప్రోగ్రాం అను పరీక్షలు నిర్వహించిన వ్యక్తి వాజ్పాయ్ అన్నారు. ఇటువంటి మహనీయుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం దేశానికే గర్వకారణమన్నారు.




## మన రాష్ట్రంతో వాజ్పేయికి ఎనలేని అనుబంధం -పరిటాల శ్రీరామ్



మన రాష్ట్రానికి వాజ్పేయితో అనుబంధం ఎంతో ఉన్నతమైనదన్నారు. చంద్రబాబు అంటేనే వాజ్పేయికి ఇష్టమైన రాజకీయ నాయకుడు ఉన్నారు. అటువంటి వ్యక్తి విగ్రహాన్ని మన ధర్మారంలో అందులోనూ మొదటగా ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. కుటిల రాజకీయాలకు దూరంగా వాజ్పేయి దేశ అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు హైవేలు చూస్తున్నామంటే ఆయన చలివేనన్నారు. శత్రుదేశం పాకిస్తాన్లో అడుగుపెట్టిన మొదటి ధైర్య శాలి వాజ్పేయి అన్నారు.

**భూ కబ్జాల రాయుడు కేతిరెడ్డి .... హరీశ్ బాబు**
2019 – 24 ధర్మవరం కబ్జాలకు కేరాఫ్ గా మారిందని ఇటువంటి సమయంలో ఈ ప్రాంతానికి తెలియని వ్యక్తిని గెలిపించారన్నారు. అందుకు తగ్గట్టు ఇక్కడ గెలుపొందిన సత్య కుమార్ యాదవ్ నిత్యం ప్రజల కోసం పరితపిస్తూ వారి అభివృద్ధి సంక్షేమం కోసం అవిరల కృషి చేస్తున్నారన్నారు. పట్టణంలో సిసి రోడ్లు వేయడంతో పాటు తాగునీరు కల్పించామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఉద్యోగ మేళా ఏర్పాటుచేసి దాదాపు 2800 వందల మందికి అవకాశాలు కల్పించమన్నారు. పరిటాల శ్రీరామ్, మధుసూదన రెడ్డి సహకారంతో ధర్మవరాన్ని ఇంత అభివృద్ధి పై వైపు నడిపించడానికి మంత్రి సత్య కుమార్ యాదవ్ పనిచేస్తున్నారన్నారు.

## అఖండ - 2లో బాలయ్య విశ్వరూపం చూస్తారు

**సినిమా ఘనవిజయం సాధిస్తుంది - ఎమ్మెల్యే దగ్గుపాటి**

**నగరంలో అభిమానులతో కలిసి భారీ బైక్ ర్యాలీ**





**అనంతపురం మల్టీప్లెక్స్, డిసెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):**
సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ నటించిన అఖండ–2 అఖండమైన విజయం సాధిస్తుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అఖండ–2 సినిమా రిలీజ్ సందర్భంగా అనంతపురం నగరంలో టిడిపి నాయకులు, నందమూరి బాలకృష్ణ అభిమానులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. టీడీపీ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ సాగింది. నగరంలోని ప్రధాన వీధుల మీదుగా జై బాలయ్య అంటూ నినాదాలు చేస్తూ ఆ బైక్ ర్యాలీ సాగింది. గౌరీ థియేటర్ లో శివలింగానికి రుద్రాభిషేకం నిర్వహించారు.

**సినిమా సక్సెస్ మీట్ కూడా అనంతపురంలోనే**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నేను మొదటి నుంచి బాలకృష్ణ అభిమానినని.. ఆయన సినిమా ఎప్పుడు వచ్చినా రాష్ట్రంలో ఒక పండుగ వాతావరణం కనిపిస్తుందన్నారు. అఖండ–2 సినిమా ఈనెల 5వ తేదిన రిలీజ్ కావాల్సి ఉందని.. కొన్ని కారణాల వలన వాయిదా పడిందన్నారు. ఇప్పుడు అన్ని అవాంతరాలను దాటుకుని.. శుక్రవారం రిలీజ్ కానుందన్నారు. అఖండ–1కు మించి అఖండ–2 సినిమా విజయవంతమవుతుందన్నారు. ఈ సినిమాలో బాలయ్య విశ్వరూపం చూస్తారన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక డాకూ మహారాజ్ సినిమా మంచి విజయం సాధించిందని.. ఈ సక్సెస్ మీట్ అనంతపురంలో నిర్వహించారన్నారు. ఇప్పుడు అఖండ–2 సినిమా కూడా గ్రాండ్ సక్సెస్ అవుతుందని..ఈ సినిమా సక్సెస్ మీట్ కూడా అనంతపురంలోనే నిర్వహించాలని బాలక్రిష్ణను కోరుతామన్నారు. అఖండ–2 చిత్రం యూనిట్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆల్ ది బెస్ట్ తెలిపారు.

## తనిఖీ నిర్వహించిన రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవి



**అనంతపురం ఎడ్యుకేషన్, డిసెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):**
ఆత్మకూరు మండల కేంద్రంలోని కస్తూరిబా స్కూల్ నందు విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలను వంటశాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యాహ్నం భోజనం పథకం ఆహార పదార్థాలను అకస్మాత్తుగా రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకి కేజీబీవీఎస్ పాఠశాల నందు స్టోర్ రూము ఆహార పదార్థాలు తనిఖీ నిర్వహించి అక్కడ ఉన్న పరిస్థితులపై విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. తర్వాత జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ నందు మధ్యాహ్న భోజన పథకాన్ని ఆహార పదార్థాలను కమిషన్ సభ్యురాలు పరిశీలించారు. ఎక్కడున్నా విద్యార్థులతో మధ్యాహ్న భోజన పథకంలోని మెనూ గురించి సరిగా అందుతున్నాయా లేదా అని విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. వంట వారితో పిల్లలుకు అందిచవలసిన ఆహార పదార్థాల గురించి సూచనలు చేశారు.

## ఓట్ల లెక్కింపు ప్రతి దశలో పారదర్శకత,ఖచ్చితత్వం, నిబంధనల కట్టుదిట్టమైన అమలు తప్పనిసరిగా పాటించాలి

### - ఎన్నికల సాధారణ పరిశీలకులు  భారతి లక్పతి నాయక్



**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11( రిపబ్లిక్ న్యూస్)**

పెద్ద శంకరంపేట,రేగోడు మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పరిశీలించినఅబ్జర్వర్ భారతి లక్పతి నాయక్రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను అబ్జర్వర్ గురువారం ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ప్రతి దశలో పారదర్శకత, ఖచ్చితత్వం, నిబంధనల కట్టుదిట్టమైన అమలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ఎటువంటి తప్పిదం లేకుండా అమలు చేయాలని, లెక్కింపులో ఏవైనా సందేహాలు తలెత్తకుండా అధిక జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.ఈ పర్యటనలో తహసీల్దార్ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కాంగ్రెస్ నాయకుడు దేవరకొండ శ్రీనివాసరావు సూచన



**ఎన్టీఆర్ జిల్లా, నందిగామ డిసెంబర్11 (రిపబ్లిక్ న్యూస్)**

నందిగామ నియోజకవర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, 10 టీవీ రిపోర్టర్ మాతంగి పుల్లారావు అనారోగ్యం నుంచి కోలుకుని ఇటీవల హైదరాబాద్ ఆసుపత్రి నుంచి ఇంటికి చేరిన సందర్భంగా, గురువారం ఆయనను నివాసంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సభ్యులు దేవరకొండ శ్రీనివాసరావు పరామర్శించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు వృత్తి ప్రకృతి దృష్ట్యా తీవ్ర ఒత్తిడిలో పనిచేస్తారని, అందువల్ల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం అని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నట్లు ఇతర రాష్ట్రాల్లో కూడా జర్నలిస్టులకు ఉపయోగపడే విధంగా హెల్త్ కార్డులను ప్రవేశపెట్టే చర్యలు ప్రభుత్వం తీసుకోవాలి అని ఆయన కోరారు. అలాగే సీనియర్ జర్నలిస్టు, ప్రజాశక్తి విలేకరి లాల్ హమ్మద్ గౌస్ మాట్లాడుతూ ం రాష్ట్ర ప్రభుత్వం అక్రిడేషన్ తో సబందం లేకుండా సీనియర్, జూనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయంతో పాటు ఇతర బెనిఫిట్స్ కల్పించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. పరామర్శ కార్యక్రమం లో %CPI% నాయకుడు మాదల వెంకటనారాయణ, గ్రామ పెద్దలు మరియు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# లేబర్ చట్టాలకు తూట్లు పొడుస్తున్న పద్మావతి ఏజెన్సీ

**కాంట్రాక్టర్ భాస్కర్ నాయుడు కార్మికులను తొలగిస్తామని బెదిరింపులు**

**ఐఎఫ్టియు నగర కార్యదర్శి దావీదు ఆగ్రహం**

**డిగ్రీ అర్హత లేని సూపర్వైజర్లను తొలగించండి**

**పద్మావతి మేనేజ్మెంట్ ఏజెన్సీ డిమాండ్**

**కార్మికులను, సూపర్వైజర్లను డిగ్రీ అర్హతతో తొలగిస్తే సమ్మె కొనసాగిస్తాం**

**కార్యదర్శి దావీదు హెచ్చరిక**

**36 రోజులుగా నిరాహార దీక్ష కొనసాగింపు**



**అనంతపురం కార్పొరేషన్, డిసెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):**

అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గత 25 సంవత్సరాలుగా పారిశుద్ధ్య కార్మికులు, సూపర్వైజర్లు పనిచేస్తున్నారు. మూడు నెలల క్రితం పద్మావతి మేనేజ్మెంట్ ఏజెన్సీ తిరుపతి వారికి పారిశుద్ధ్య పనులు చేయించే టెండర్ దక్కింది. ఏజెన్సీ వారితో ప్రభుత్వం ఎం ఓ యు లో కుదుర్చుకున్న అగ్రిమెంట్లో, ప్రభుత్వ జీవోలో, 50 సంవత్సరాలు నిండిన కార్మికులను, డిగ్రీ సర్టిఫికెట్ లేని సూపర్వైజర్ లను తొలగించాలని ఉంది.

అందుకు గాను డిగ్రీ సర్టిఫికెట్ లేని సూపర్వైజర్లు 22 మందిని, 50 సంవత్సరాలు నిండిన 35 మంది కార్మికులను మొత్తంగా 57 మంది కార్మికులను విధుల నుండి తొలగిస్తున్నామని వీరి స్థానంలో కొత్త వారిని తీసుకుంటున్నామని ఏజెన్సీ వారు ప్రకటించడం జరిగింది.

దీన్ని వ్యతిరేకిస్తూ కార్మికులు సిఐటియు అనుబంధంగా గత 35 రోజులుగా రిలే నిరాహార దీక్షలను ఆస్పత్రి గేటు ముందర కొనసాగిస్తున్నారు. గురువారం ప్రజా సంఘాల నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతుగా భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు ) జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ , ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సాకే హరి, రాయలసీమ విద్యావంతుల వేదిక కార్యదర్శి వెంకటేష్, పిడిఎస్యు రాష్ట్ర కమిటీ సభ్యులు శంకర్, ఐ ఎఫ్ టి యు నగర కమిటీ కార్యదర్శి దావీద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం కాంట్రాక్టర్ భాస్కర్ నాయుడుతో ఫోన్లో కార్మికుల సమస్యల మీద మాట్లాడారు. అందులో భాగంగా హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యంతో చర్చించి ఒక్క కార్మికుని కూడా విధుల నుండి తొలగించకూడదని డిమాండ్ చేశారు.కార్మికులకు వ్యతిరేకంగా వారిని తొలగిస్తే ... కార్మికులందరూ ఐక్యమత్యంతో సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇప్పటివరకు పారిశుద్ధ్య ఏజెన్సీ ఒక కార్మికుడికి కూడా నోటీసు ఇవ్వకుండానే కార్మికులను తొలగిస్తున్నామని బెదిరింపులకు పాల్పడడం




జరుగుతుందన్నారు. ఏజెన్సీ కాంట్రాక్టర్ భాస్కర్ నాయుడు లేబర్ చట్టాలు అమలు పరచకుండా వాటికి విరుద్ధంగా మాట్లాడుతున్నారన్నారు. కార్మికులందరూ యధావిధిగా విధులలో కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో కార్మికుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు రాజశేఖర్ శెట్టి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు దేవి విస్తృత పర్యటన

**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 11,(రిపబ్లిక్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవి గురువారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. రెండు రోజుల పర్యటన కోసం జిల్లాకు వచ్చిన సభ్యురాలుముందుగా అనంతపురం రూరల్ మండలం కురుగుంటలో ఉన్న ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల (బాలికలు) పాఠశాల, కళాశాలను తనిఖీ చేసి స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, విద్యార్థులకు అందిస్తున్న మెనూ వివరాలను రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవి సమగ్రంగా పరిశీలించారు. అనంతరం ఆత్మకూరు కేజీబీవీ స్కూల్ ను తనిఖీ చేసి స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, విద్యార్థులకు అందిస్తున్న మెనూ వివరాలను అడిగి తెలుసుకుని, అక్కడ వంట బాగా చేసినందుకు వంట వారిని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు సన్మానించారు. ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకాన్ని తనిఖీ చేశారు. అలాగే ఆత్మకూరు మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. తదనంతరం బెలుగుప్ప మండలంలోని కాలువ పల్లి గ్రామంలో అంగన్వాడి 1, 2 కేంద్రాలను రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు తనిఖీ చేశారు. ఈ కేంద్రంలో 7 కందిపప్పు ప్యాకెట్లు గడువు ముగిసిపోగా, అంగన్వాడి



కేంద్రం ఆయిల్ ప్యాకెట్స్ కందిపప్పు ఎక్స్పైర్ అయి ఉండడంతో సంబంధిత అంగన్వాడి టీచర్ కి, సూపర్వైజర్ కి మెమో జారీ చేయాలని అధికారులను కమిషన్ సభ్యురాలు ఆదేశించారు. బెలుగుప్ప మండలంలోని కాలువ పల్లి గ్రామంలో 1, 2 రేషన్ షాపులను తనిఖీ చేయగా, ఎఫ్పి షాప్ లో బియ్యం 1,631 కేజీ, జొన్నలు 267 కేజీలు, రాగులు 160 కేజీలు లేని కారణం చేత, డీలర్ ఎంఎల్ఎస్ పాయింట్ కు వెళ్లి చెక్ చేయని కారణం చేత 6ఏ కేసు నమోదు చేశారు. అందులో భాగంగా ఎఫ్పి షాప్ లో 29 పామాయిల్, రాగి కేజీ, జొన్నలు రెండు కేజీలు బియ్యం 155 కేజీలు ఎక్కువగా ఉన్నవని గుర్తించారు. బెలుగుప్ప మండలంలోని కాలువపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకాన్ని తనిఖీ చేశారు. ఆ తరువాత కళ్యాణదుర్గం మండల కేంద్రంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ ను రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవి తనిఖీ చేశారు. ఏపీ మోడల్ గర్ల్స్ హాస్టల్ లో గంజి వార్చుతున్నారని, రాగి పిండి లూస్ వస్తుంది, ఎక్స్పైరీ డేట్ లేదని తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే కళ్యాణదుర్గం మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ స్కూల్ ను తనిఖీ చేశారు.

అనంతరం రాయదుర్గం మండల కేంద్రంలో ఉన్న ఇందిరాగాంధీ ఎంపీయుపీ స్కూల్ ను తనిఖీ చేశారు. ఆ తరువాత గుమ్మగట్ట మండల కేంద్రంలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల (బాలికలు) పాఠశాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు తనిఖీ చేశారు. తదనంతరం రాయదుర్గం మండల కేంద్రంలో ఉన్న పురపాలక ప్రాథమిక ఉన్నత పాఠశాల, మండల స్టాక్ పాయింట్ గోడౌన్, సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ ఇంచార్జి పిడి చల్లా లలిత, సమగ్ర శిక్ష జిసిడిఓ కవిత, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అఖండ -2లో బాలకృష్ణ నటనతో అందరికీ గూప్స్ బమ్స్

### నందమూరి అభిమానులకు శుభాకాంక్షలు  -రాజీవ్ కాలనీ పంచాయతీ అధ్యక్షుడు అశోక్ కుమార్

**అనంతపురం మల్టీప్లెక్స్, డిసెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):**

గెడెదం అశోక్ కుమార్ నందమూరి బాలకృష్ణ అభిమాని, ఊహ తెలిసినప్పటి నుంచి బాలకృష్ణ అంటే చచ్చేంత ప్రేమ. బాలకృష్ణ సినిమాలను చూస్తూ పెరిగిన అతను ఆ అభిమానంతో తెలుగుదేశం పార్టీలో ఒక కార్యకర్త నుంచి పంచాయతీ అధ్యక్షుడు వరకు అంచెలంచలుగా ఎదిగాడు. బాలకృష్ణ నటనలకు అశోక్ కుమార్ అభిమాని.

**అఖండ - 2 తో బాలకృష్ణ అభిమానులకు పండగ**

రాజీవ్ కాలనీ పంచాయతీ అధ్యక్షుడు అశోక్ కుమార్, పి డి ఎస్ యు ఉదయ్ తమ ప్రత్యేక అభిమానంతో అఖండ విజయం సాధించాలని పేర్కొన్నారు. గురువారం సినిమా రిలీజ్ సందర్భంగా నందమూరి అభిమానులకు, సినీ





ప్రేక్షకులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.అఖండ - 2 సినిమాతో బాలకృష్ణ అభిమానులకుఒక పెద్ద పండుగనే చెప్పవచ్చు. అందులో భాగంగా సినిమా వాయిదా పడటంతో బాలకృష్ణ అభిమానుల్లో ఒక టెన్షన్ వాతావరణం నెలకొంది. దీంతో ఎప్పుడు రిలీజ్ అవుతుందోనని ఆందోళనలో అభిమానులు ఎదురుచూస్తున్న పరిస్థితి ఏర్పడింది. చివరికి గురువారం సినిమా విడుదలకు నోచుకుంది. ఎట్టకేలకు అఖండ - 2 సినిమా రిలీజ్ కావడంతో బాలకృష్ణ అభిమానులు పండగ చేసుకున్నారు. అందులో భాగంగా గురువారం దగ్గుపాటి ఎమ్మెల్యే తో అభిమానులు ర్యాలీగా సినిమా హాల్ కు చేరుకున్నారు. సినిమా పోస్టర్స్ తోనే బాలకృష్ణ అభిమానులకు గుప్స్ బంప్స్ తెప్పిస్తున్నాయి. అయితే అఖండ సినిమాలో బాలకృష్ణ నటన విశ్వరూపాన్ని చూపిస్తారని అంచనా అభిమానుల్లో ఉంది. ముఖ్యంగా సినిమా డైలాగులకు బాలకృష్ణ సినిమా పెట్టింది పేరు. కంటెంట్ ఉన్న అఖండ సినిమాతో బాలకృష్ణ విశ్వ నటనను చూడవచ్చని అభిమానుల అంచనా. ఏది ఏమైనప్పటికీ అఖండ – 2 సినిమా అభిమానుల ఖాతాలో చేరుతుందని ఆశిద్దాం.

# వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా బల్లా పల్లవి

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపిన బల్లా పల్లవి



**అనంతపురం మార్కెట్, డిసెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):**యువ మహిళా నాయకురాలుగా, మాజీ కార్పొరేటర్ గా పదవులు చేపట్టి, తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని ప్రజాక్షేత్రంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపుని సొంతం చేసుకున్న బల్లా పల్లవికి అదృష్టం వరించింది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బల్లా పల్లవికిఅనంతపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా అవకాశం కల్పించారు. అందులో భాగంగా ఆమెకు పలువురు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి



అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, విద్యాశాఖ మంత్రి మంత్రి నారా లోకేష్ కు, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వైస్ చైర్మన్ గా అర్షదుల్లా నియమితులయ్యారు.

## అమరావతికి శాశ్వత హెూదా.. పార్లమెంటులో బిల్లు పెడతాం: కేంద్ర మంత్రి పెమ్మసాని

**డిసెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి శాశ్వత హెూదా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో గానీ, లేదా వచ్చే సమావేశాల్లో గానీ అమరావతిని ఏకైక రాజధానిగా గుర్తిస్తూ బిల్లు ప్రవేశపెడతామని ఆయన తెలిపారు.

రాజధానిని 2014 నుంచి గుర్తించాలా? లేక ఇప్పటి నుంచి గుర్తించాలా? అనే దానిపై ఉన్న సాంకేతిక కారణాల వల్లే బిల్లు ఆలస్యమవుతోందని పెమ్మసాని వివరించారు. ఈ ప్రక్రియను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని అన్నారు. అమరావతి బిల్లుపై వైసీపీ అధినేత జగన్ విషం కక్కుతున్నారని, ఆయనను శాశ్వతంగా రాజకీయ సమాధి చేయాలని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్‌కు పాలన చేతకాకపోవడం వల్లే 34 వేల మంది రైతులు ఇచ్చిన భూములను సద్వినియోగం చేసుకోలేక రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేశారని ఆరోపించారు.అమరావతిని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పటికే వేలాది మంది నిర్మాణ పనుల్లో పాలుపంచుకుంటున్నారని పెమ్మసాని తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇప్పటికే 16 జాతీయ సంస్థలకు శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. త్వరలోనే హడ్కో, కాగ్, పోస్టల్ భవనం, కేంద్రీయ విద్యాలయాలు వంటివి అమరావతిలో ఏర్పాటు కానున్నాయని పేర్కొన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారుల నిర్మాణానికి కూడా ప్రయత్నాలు ముమ్మరం చేశామని ఆయన వెల్లడించారు.

# “విజయవాడలో బీసీ హక్కుల కోసం చారిత్రక బీసీ రిజర్వేషన్ సభ - భవిష్యత్ రాజధానిలో బీసీల పాత్రకు గట్టి డిమాండ్”

**రాజధానిలో 33,000 ఎకరాల్లో సగం బీసీలకే %-% విజయవాడ బీసీ డిక్లరేషన్‌తో ప్రభుత్వాలకు అల్టిమేటం”**

**“బీసీ రక్షణ చట్టం, నిజమైన రిజర్వేషన్ల కోసం విజయవాడ నుంచి ప్రారంభమైన బహుజన పోరాట యాత్ర” బహుజన సేన రాష్ట్రా వ్యవస్థపాకులు శ్రీ చందు.**









విజయవాడ **11, డిసెంబర్( రిపబ్లిక్ న్యూస్ )**

విజయవాడ నడిబొడ్డున జరిగిన భారత చైతన్య యువజన పార్టీ బీసీవై పార్టీ ఆధ్వర్యంలో నేడు ఏపీ బీసీ మహా సదస్సు%-% చర్చ కార్యక్రమం రాజధాని బిసివై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ గారి అధ్యక్షతన బహుజన సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ చందు గారు ముఖ్యఅతిథిగా పాల్గొని బిసిలు రాజ్యాధికారంగా అడుగులు వెయ్యాలని మాట్లాడుతూ యావత్తు బీసీ సమాజానికి ప్రత్యేకంగా బహుజన సేన రాష్ట్ర కమిటీ తరపు నుంచి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ...

?అజెండాలో పెట్టినటువంటి నాలుగు అంశాలలో మొదటి అంశం 1000 ఎకరాలు బీసీలకు కావాలని చెప్పేసి అన్నగారు పెట్టారు. ఆ పాయింట్ వింటూనే ఇదేందన్నా వెళ్లి భూమి మీద పడ్డాడు, భూమి వెయ్యి ఎకరాలు దేనికి? అసలు ఎందుకు అడుగుతున్నారు? అనే క్వశ్చన్ మార్క్ నాకు కలిగింది.

?మీరు బాగా, చాలా లోతుగా, భవిష్యత్తుగా ఆలోచిస్తే... 1000 ఎకరాలు అని అడగడంలోనే, అసలు ఆ ప్రశ్న పుట్టడంలోనే ఒక పెద్ద గొప్ప చైతన్యం ఉందని, భవిష్యత్ తరాలకు ఉపయోగకరంగా ఉందని మేము భావిస్తున్నాం. ఏ రకంగా? ఇది శాస్త్రీయబద్ధంగా 1000 ఎకరాలు కావాలని గుడ్డిగా అడిగేస్తే సరిపోదు. శాస్త్రీయబద్ధంగా నిరూపించుకోగలగాలి. బయట సమాజానికి సమాధానం చెప్పుకోగలగాలి. ఆ రకంగా నిలబడాలి అని ఆలోచించే పెట్టారు.

?ఒక్కసారి మనం తెలంగాణలోకి తొంగి చూడాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ లోకి తొంగి చూడాల్సిన అవసరం ఉంది. జార?ండ్ రాజధానిలోకి మనం తొంగి చూడాల్సిన అవసరం ఉంది. ఢిల్లీ రాజధాని న్యూఢిల్లీలోకి మనం తొంగి చూడాల్సిన అవసరం ఉంది. పక్కనే ఉన్నటువంటి చెన్నైని కూడా మనం చూడాల్సిన అవసరం ఉంది. ఇక్కడ కర్ణాటక బెంగళూరుని చూడాల్సిన అవసరం ఉంది. ఈ అన్ని నగరాల్లో, భారతదేశంలో బీసీల యొక్క స్థితి గతి, ఆ రాజధానిలో మన వాళ్ళ పాత్ర ఏందీ అనేది ఎవ్వరూ కూడా ఇప్పటి వరకు ఏ సమాజం కూడా ప్రశ్నించలేదు.

?మొదటిగా 1000 ఎకరాలు అడిగారు. మేము చెప్తున్నాం... 1000 కాదు, ఇప్పుడు చెప్తున్నాం రాజధానికి 33,000 ఎకరాల పైగా తీసుకుంటున్నారు కదా, అందులో సగం బీసీలకే దక్కేరకంగా మనం ఈ వేదిక నుంచి డిమాండ్ చేస్తే తప్పేమీ కాదు, అతిశయోక్తి ఏమీ కాదనేది నా అభిప్రాయం. నా అభిప్రాయం అది.

?సరే, మరి ఇంకోటి.. రాజధానిలో బీసీల పాత్ర. అంటే బీసీల పాత్ర అంటే ఇందాక అన్నగారు మాట్లాడినట్టుగా బిల్డింగులు కట్టే కూలీ పాత్ర కాదు. ఇది చాలా భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని మాట్లాడాల్సినటువంటి డిమాండ్ ఇది. ఇది ఆషామాషీ సమావేశం కాదు. నిజంగానే ఇది చారిత్రకమైనటువంటి సమావేశం. రాజధానిలో బీసీల పాత్ర అంటే నిర్మాణంలో బీసీల పాత్ర పునాదుల దగ్గర మాత్రమే కాదు, ఆ నిర్మాణం చేసిన భవనాల్లో ఉద్యోగుల పాత్ర మనకెంత? ఉద్యోగులు ఎంతమంది? బీసీల జనాభాకు అనుగుణంగా ఆ భవనాల్లో కలెక్టర్లుగా మన వాళ్ళు బీసీలు ఉండాలి. అందులో అసిస్టెంట్ కలెక్టర్ గా బీసీలు ఉండాలి. అక్కడ సెక్రటేరియట్ లో సగం మంది బీసీలు ఉండాలి. ఇదీ బీసీల పాత్ర అంటే.. ఇదీ రాజధానిలో బీసీల పాత్ర. మనమేదో కూలినాలీ చేసుకునే పాత్ర కాదు. ఇలాంటి విషయాలు మనం మాట్లాడాలి.

?ఇప్పుడు ప్రభుత్వం ఏం మాట్లాడుతోంది? 34% ఇస్తాం అంటోందా? మనం ప్రశ్నించాల్సిన అవసరం ఉంది ఈ వేదిక నుంచి అన్నగారి ద్వారా. 5 గంటలకు ఇచ్చే తీర్మానంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. 34% ఏ ప్రాతిపదికన 34 అని తీర్మానం చేసి మీరు రిజర్వేషన్లు ఇస్తామంటున్నారు? మీ దగ్గర ఉన్న గణాంకాలు ఏంటి? ప్రభుత్వం దగ్గర ఉన్నటువంటి గణాంకాలు ఏంటి? 34% ఎట్లా నిర్ధారిస్తారు? ఎవడబ్బ సొమ్ము 34%? ఎవరు చెప్పారు? చంద్రబాబు నాయుడు గారు వాళ్ళ తండ్రి గారు ఏమైనా లెక్కలేసి 34 ఇస్తామని చెప్పారా? లేదా ఇటు వైపు వైసీపీ ప్రభుత్వం లెక్కలేసి చెప్పారా? ఏ గణాంకాల ఆధారంగా 34 ఇస్తామని మాట్లాడుతున్నారు? ఏ గణాంకాల ఆధారంగా పంచాయతీ ఎలక్షన్స్ కి వెళ్తామని మీరు మాట్లాడుతున్నారు? ఆ గణాంకాలు బయటపెట్టిన తర్వాతే రిజర్వేషన్ గురించి ఏ పార్టీ అయినా మాట్లాడాలని చెప్పి ఈ సందర్భంగా, ఈ వేదిక నుంచి ప్రభుత్వాలను డిమాండ్ చేయాల్సిన అవసరం ఉంది, ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. ఈ వేదిక అలాంటి తీర్మానం చేయాల్సిన అవసరం ఉందని నేను కోరుకుంటున్నాను.

?మిత్రులారా గమనించండి.. అన్నగారు పెట్టారు 44% రిజర్వేషన్లు కుల గణన జరిగిన తర్వాత అని. 44% రిజర్వేషన్లు కూడా మనం మురళీధర్ రావు కమిషన్ సిఫార్సుల ఆధారంగా అన్నగారు అడిగి ఉండొచ్చు. బహుశా 1986లో 44%.. అది మురళీధర్ రావు కమిషన్ సిఫార్సులు అవి. కానీ.. 44% కూడా మనం నిర్ధారణకు వచ్చేది వద్దు. ఈ ప్రభుత్వానికి చేతనైతే ఆంధ్రప్రదేశ్ బీసీ సమాజంలో ఒక చారిత్రక ఘట్టంగా మిగిలిపోతుంది. ఎందుకు ఈ మాట మాట్లాడుతున్నానంటే.. 1986లో మన బీసీల దెబ్బకి ఎన్టీఆరే భయపడి వచ్చి మురళీధర్ రావు కమిషన్ ఆధారంగా రిజర్వేషన్ 44% శాతానికి పెంచాడు. తర్వాత జరిగింది మోసం రెండో విషయం. ఒక తిరుపతిలో ఒక బీసీ సమాజం మొత్తం కూర్చొని ఎన్టీఆర్ కు అల్టిమేటం ఇస్తే, భయపడి దిగొచ్చి పట్టించుకోనోడు బీసీ రిజర్వేషన్ల గురించి పట్టించుకొని మాట్లాడాడు. విజయవాడ కేంద్రంగా ఈరోజు సాయంత్రం 5 గంటలకు మనం అల్టిమేటం ఇద్దాం. ఆ అల్టిమేటం ఆధారంగా పోరాటం చేద్దాం. మైకుల్లో గట్టిగా మాట్లాడినట్టు కాదు.. పోరాటం రోడ్డు పైన చేద్దాం. బీసీ సమాజాన్ని మనం మేల్కొల్పుదాం అనే విషయాన్ని ఈ సందర్భంగా అందరూ గుర్తుంచుకోవాలి.

?మీరు అదే రకంగా బీసీ రక్షణ చట్టం.. రక్షణ చట్టాలు ఎవరికీ కావాలి? ఎవరి పైన దాడులు జరుగుతున్నాయో నాటి నుంచి నేటి వరకు.. రక్షణ చట్టం మేం ఇస్తామని చెప్పి ఈరోజు కాలయాపన చేసి కనీసం పట్టించుకోకుండా మాట్లాడిన పరిస్థితి ఉంది. నేను బీసీ సంక్షేమ శాఖ మంత్రి గారికి రాత్రే ఫోన్ చేస్తే.. పీఏ గారు కాలెత్తి అపాయింట్మెంట్ ఇవ్వాలంటే పార్టీ మీటింగ్ ఉంది, పార్టీ మీటింగ్ అయిపోయిన తర్వాత మీకు అపాయింట్మెంట్ ఇస్తామని మాట్లాడుతున్నారు. బహుశా చెప్తున్నాం.. ఇదీ ఒక చారిత్రక ఘట్టంగా 5 గంటలకు జరిగే తీర్మానాల్లో “విజయవాడ బీసీ డిక్లరేషన్” (%ఎఱయిఖుఖుఖు దీజ ఇవఎశ్రీఖతీఫ్‌ఱశీఅ%) పేరుతో.. నా అభిప్రాయం చెప్తున్నా.. “ఆంధ్రప్రదేశ్ బీసీ డిక్లరేషన్” పేరుతో మనం ఒక ఐదు సమస్యలను, ఐదు డిమాండ్లను ఈ ప్రభుత్వం ముందు, ఈ సమాజం ముందు ఉంచుదాం. నేను సిద్ధంగా ఉన్నాను.. జరగబోయే 29 గానీ, 26 గానీ అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు ఏదైతే డిక్లరేషన్ ఇక్కడ పాస్ అవుతుందో.. ఆ డిక్లరేషన్ పేరుతో నేను ఉద్యమానికి బీసీ సమాజంతో పాటు ఎస్సీ, ఎస్టీ సమాజాన్ని కూడా కూడగట్టుకొని కలెక్టరేట్ల ముందు ఉద్యమానికి నేను పోతున్నాను. మీరందరూ కూడా మీ మీ సమాజాన్ని కూడా కూడగట్టుకొని కలెక్టరేట్ల ముందు ఇక్కడ జరిగే తీర్మానాన్ని మనం బలపరచాల్సిన అవసరం ఉంది.

?మిత్రులారా మీరు గమనించండి.. అన్నగారు ఇంతకు ముందే ఒక ప్రకటన చేశారు. నేను ఆంధ్రప్రదేశ్ మొత్తం త్వరలో ఒక యాత్ర చేయబోతున్నానని. మేము కోరుతున్నాం.. మీరు కచ్చితంగా ఇదే సమయం, ఇదే సందర్భం.. మన బీసీ సమాజాన్ని మేల్కొల్పడానికి ఇంతకంటే సందర్భం మరొక ఛాన్స్ రాదు. ఈ ప్రభుత్వాలను ఎండగట్టడానికి మీరు “బీసీ రిజర్వేషన్ యాత్ర” పేరుతో మీరు యాత్ర మొదలుపెట్టండి. మీ సమాజం, బీసీ సమాజం మొత్తం మీతో పాటే ఉంటుందనే విషయాన్ని సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

?పోరాటం ద్వారానే.. ప్రజా పోరాటం ద్వారానే మీరు నాయకులు అవుతారు, లీడర్లు అవుతారు. మనం రాజ్యాధికారం దిశగా పోతాం, మన సమాజం మనతో నమ్ముతాది. ఎందుకంటే.. ఎందుకు ఈ మాట మాట్లాడుతున్నానంటే.. కరేడు గ్రామంలోకెళ్లి ఎవరన్నా మెజారిటీగా ఓట్లు ఎవరికి వేస్తారంటే ఏం చెప్తారబ్బా? కరేడు గ్రామంలోకెళ్లి రామచంద్ర అన్న ఓటు అడిగితే ఓటు వేయకుండా ఉంటారా? ఏ పార్టీకి కూడా ఓటు వేయరు రామచంద్ర అన్న పక్కన నిలబడతారు. నేను ఘంటాపథంగా చెప్పదలుచుకున్నా. ఎందుకంటే ఇది పోరాటంలో నుంచి వచ్చినటువంటి విజయం. కరేడు గ్రామం విజయం ఏదో భిక్షతో వచ్చింది కాదు. పోరాటంలో నుంచి పుట్టుకొచ్చినటువంటి విజయం. ఇలాంటి పోరాటం మనం రాష్ట్రవ్యాప్తంగా చేసుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత.. మన జాతులు చైతన్యం చేసుకోవాల్సిన పరిస్థితుల్లో మనం ఉన్నాం కాబట్టి.. సమాజం మొత్తం కూడా..

?రామచంద్ర అన్న గురించి ఎవరో ఇందాక మాట్లాడారు. నమ్మాలి మన పెద్దలు స్టార్టింగ్ మాట్లాడినట్టు.. అయ్యా వైసీపీ నిర్బంధాలు పెట్టినట్టు, టీడీపీ నిర్బంధాలు పెట్టినట్టు.. అసలు పోలీసుల్లో అన్నను నిర్బంధించినట్టు రాష్ట్రంలో ఏ నాయకుడిని కూడా ఈ రెండు ప్రభుత్వాలు నిర్బంధించినట్టు ఏ నాయకుడిని కూడా నిర్బంధించలేదు. అవసరమైతే పాకిస్థాన్ నుంచి వచ్చినోళ్ళకు కూడా భద్రత కల్పించి మీటింగులు చేశారు ఢిల్లీలో ఏమో గానీ.. ఇక్కడ ఈ గడ్డ మీద పుట్టినటువంటి రామచంద్ర అన్న గారిని రెండు పార్టీలు కూడా ఎక్కడ బీసీ సమాజం చైతన్యం అయిపోతుందనే ఉద్దేశంతో అడ్డంకులు సృష్టిస్తూనే ఉన్నా కూడా.. బీసీ సమాజం మేల్కొని రాజ్యాధికారం

# ఫాసిస్ట్ శక్తులను ప్రతిఘటిద్దాం

## కమ్యూనిస్టుల ఘనంగా వసంతాల వేడుకలు -సిపిఐ శ్రేణులకు డి.రాజా పిలుపు

**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):**

కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు ఇదే స్ఫూర్తితో ఫాసిస్టు శక్తులను ప్రతిఘటించడానికి సమాయత్తం కావాలని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా పిలుపునిచ్చారు. అనంతపురంలోని లలిత కళా పరిషత్ వేదికగా సిపిఐ జిల్లా కమిటీ నేతృత్వంలో గురువారం జరిగిన అమరవీరుల సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశానికి జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి అధ్యక్షత వహించగా అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.జాఫర్ జిల్లా సహాయ కార్యదర్శులు చిరుతల మల్లికార్జున, జె.రాజారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అనేకమంది కమ్యూనిస్టు నాయకులు ప్రజాసంక్షేమం కోసం తమ వ్యక్తిగత జీవితాలను, ఆస్తులను అర్పించారని ఆయన స్మరించారు. భారతదేశం వలసరాజ్యంగా ఉన్నప్పుడు కమ్యూనిస్టు పార్టీ, కాంగ్రెస్ పార్టీ రెండూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన సందర్భాలను గుర్తుచేశారు. కమ్యూనిస్టు కార్యకర్తలపై బ్రిటిష్ పాలకులు అణచివేతలు, కుట్ర కేసులు నమోదుచేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఎంగేజ్ వంటి కార్యకర్తలను ఉరిశిక్ష విధించారని పేర్కొన్నారు. పూర్ణ స్వరాజ్ నినాదాన్ని భారత కమ్యూనిస్టు పార్టీనే మొదటగా ఇచ్చిందని, స్వాతంత్ర భారత్‌కు రాజ్యాంగం అవసరం అనే విషయాన్ని కూడా కమ్యూనిస్టులే స్పష్టంగా ప్రతిపాదించారని రాజా తెలిపారు. సముద్వాల స్వాతంత్ర్య పోరాటాన్ని స్మరించుకుంటూనే ప్రస్తుత పార్లమెంటు వ్యవస్థను ఆయన విమర్శించారు. మోడీ బయటకు గాంధీ పేరును జపిస్తున్నప్పటికీ, ఆయన మనసులో గాంధీ హత్యకు బాధ్యుడైన నాథూరామ్ గాడ్సేనే ఉన్నాడని ఆరోపించారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ స్వేచ్ఛ, సమానత్వం విలువలను పీఠికలో పొందుపరచినా, మతవాదులతో ఎప్పుడూ రాజీపడలేదన్నారు. మోడీ ప్రభుత్వ విధానాలు దేశ కార్మికుల, కష్టజీవుల ప్రయోజనాలకు పనికిరావని, అవి అంబానీ%-%అదానీల ప్రయోజనాల కోసం మాత్రమే అమలు అవుతున్నాయని





రాజా విమర్శించారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు ఆంధ్ర ప్రజలు వ్యతిరేకంగా నిలబడుతున్న విషయాన్ని గుర్తుచేశారు. భారత కమ్యూనిస్టుల చరిత్ర త్యాగధనమయినదని, ఇటువంటి చరిత్ర కల కమ్యూనిస్టులు మతాధారిత ప్రభుత్వాల ఎదుట తప్పకుండా పోరాటం కొనసాగిస్తారని రాజా ప్రకటించారు. కష్టజీవులు ఉన్నంతవరకు కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఎవ్వరూ నాశనం చేయలేరని, అదే కమ్యూనిస్టుల అంతిమ విజయం అవుతుందని ఆయన స్పష్టం చేశారు.

**ఎర్ర జెండా పోరాటాలతోనే పేదోడికి భూమి : రామక్రిష్ణ**

స్వాతంత్రోద్యమంలో అలుపెరగని పోరాటాలు సలిపిన ఎర్రజెండా పేదవాడికి భూమి దక్కేవరకు ఉద్యమాన్ని కొనసాగించిందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో 4500 మంది అసువులు బాసి 10 లక్షల ఎకరాలు భూమిని పేదలకు పంచిన ఘనత సాధించిందన్నారు. రాయలసీమలో ముఖ్యంగా అనంతపురం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు నిర్బంధాలకు ఎదురొడ్డి భూస్వాముల చెరలో ఉన్న వేల ఎకరాల భూమిని పేదలకు పంచి దున్నేవాడికి భూమి నినాదాన్ని బలంగా తీసుకెళ్లారని చెప్పారు. ఐదుకల్లు సదాశివన్,నీలం రాజశేఖరరెడ్డి,తరిమెల నాగిరెడ్డి,వి.కె.ఆదినారాయణ రెడ్డి, గుత్తి రామకృష్ణ, బంగి రామప్ప, బంగి ఎర్రి స్వామి, పి ఎస్ శర్మ వంటి స్వాతంత్ర ఉద్యమ నాయకులు పేదల పక్షాన నిలబడి పోరాటాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. జవహర్లాల్ నెహ్రూ స్వాతంత్ర్య ఉద్యమ పోరాట ఫలితంగా 12 సంవత్సరాలు జైల్లో ఉంటే ఇటీవల ప్రధానమంత్రి మోదీ పార్లమెంటులో ఆయనను అవమానిస్తూ మాట్లాడటం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. 12 ఏళ్ల కిందట అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతులు , నిరుద్యోగులు, ఉపాధి లేక ధరల పెరుగుదలతో అవినీతి అక్రమాలతో ప్రజలు విసిగి పోయారని మండిపడ్డారు. నరేంద్ర మోడీ , చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ఆస్తులను ఆదాని అంబానీలకు దారాదత్తం చేయడానికి పూనుకున్నారన్నారు. విద్య , వైద్యం , ప్రాజెక్టులు సైతం కార్పొరేట్ శక్తులకు అమ్ముకోవడానికి ఏర్పాట్లు చేశారని గుర్తు చేశారు. దేశం ప్రమాదంలో పడుతుందని, హిందూ , ముస్లిం, క్రైస్తవులకు తగాదాలు పెట్టి అల్లర్లు సృష్టిస్తున్న భారతీయ జనతా పార్టీకి అధికారంలో కొనసాగే హక్కు లేదన్నారు. మావోయిస్టులను చర్చలకు పిలిచి కాల్చి చంపడం చూస్తుంటే నరేంద్ర మోడీ అమిత్ షాలు ఏం సాధించాలనుకుంటున్నారో తెలియడం లేదన్నారు . నక్సలైట్లు జనజీవన స్రవంతిలోకి వచ్చి వామపక్ష పార్టీలతో కలిసి పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

**మూడో ప్రత్యామ్నాయం కోసం ప్రయత్నం చేద్దాం : జి.ఈశ్వరయ్య**

రాష్ట్రంలో తెలుగుదేశం, వైసీపీ, జనసేన పార్టీలకు ప్రత్యామ్నాయంగా రాజకీయ వేదిక ఏర్పాటుకు కమ్యూనిస్టు పార్టీ చొరవ చూపిస్తుందని రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య వెల్లడించారు. చంద్రబాబు, జగన్మోహన్ రెడ్డి పవన్ కళ్యాణ్ ముగ్గురూ ముగ్గురేనని రాష్ట్ర ప్రజల బాగోగులు వారికి పట్టవని భారతీయ జనతా పార్టీతో ఒప్పందాలతో ముందుకు సాగుతున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ అనేక ఉద్యమాలు చేసిన ఫలితంగానే ప్రజలకు ఫలాలు అందాయని గుర్తు చేశారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ అజెండాను రాబోవు రోజుల్లో గ్రామ గ్రామానికి తీసుకెళ్లాల్సిన ఆవశ్యకతను గుర్తు చేశారు . రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టుల సాధనలో రాయలసీమ కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిది అన్నారు. అనంతపురం జిల్లాలో అనేకమంది కమ్యూనిస్టు పార్టీ యోధులు ఉద్యమాలు చేసిన తర్వాత పేదవాడికి భూమి దక్కిందని వారిని స్మరించుకుంటూ వారిని సన్మానించుకోవడం మన అదృష్టమన్నారు. రాష్ట్రంలో విద్య , వైద్యం , ప్రైవేటుపరం చేయడానికి చంద్రబాబు కుట్ర చేశారని దీన్ని తిప్పి కొట్టాలన్నారు. నిరుద్యోగం పెరిగిపోతుందని ప్రతిరోజు 39 మంది రైతులు సగటున ఆత్మహత్యలకు పాల్పడుతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక ఏర్పాటు కోసం సిపిఐ ముందుండి నడిపిస్తుందని ఇందుకోసం బడుగు బలహీన వర్గాలు, వామపక్ష భావజాలంతో కలిగిన పార్టీలన్నీ ఏకం కావాలని ఈశ్వరయ్య పిలుపునిచ్చారు.

**మహారథులు ఉదయించి సూర్య కాంతి వెలుగులు**

రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం అతిరథ మహారథులు ఉదయించి సూర్య కాంతి వెలుగును భారతదేశమంతా వ్యాపింప జేశారని, మహానుభావుల ఉద్యమాల బాటలో మనం పయనించాల్సిన అవసరమాసన్నమైందన్నారు. వారు అస్తమించినా వారి ఆశయాలు జీవించే ఉన్నాయని, నిరంతరం వారు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం, భూమికోసం ఉన్నత వర్గాలను ఎదిరించి అనేక పోరాటాలు చేసి అశువులు బాశారని, వారిని స్మరించుకుంటూ వారి కుటుంబాలను గౌరవించడం ఆనందంగా ఉందన్నారు. నాటి ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై భారత కమ్యూనిస్టు పార్టీ ఎనలేని ఉద్యమాలు చేశారని కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ చరిత్ర చెప్పుకుంటూ పోతే పుటలు చాలవని, ఇంతటి ఘనమైన చరిత్ర ఒక కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందన్నారు.

దాదాపు 250 మంది భారత కమ్యూనిస్టు పార్టీ అమరవీరుల కుటుంబాలను శతాబ్ద ఉత్సవాలకు ఆహ్వానించి సిపిఐ జాతీయ కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు సి.జాఫర్,జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు సి.మల్లికార్జున, జె.రాజారెడ్డిల చేత సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. సంజీవప్ప, బి.కేశవరెడ్డి, పి.రామకృష్ణ, జి.గోపాల్ ఎన్.శ్రీరాములు, తలారి నారాయణస్వామి, ఏ.పద్మావతి, స్వాతంత్ర్య సమరయోధులు పెద్ద వడుగూరు సూర్యనారాయణ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు, సి. లింగమయ్య తలారి రంగయ్య, బి.రమణయ్య, జి.సంతోష్ కుమార్.శ్రీశైలం రాజేష్ గౌడ్,నాగార్జున, ఈ.కుళ్లాయిస్వామి,,మల్లికార్జున,మేకల రమేష్, చెన్నప్ప యాదవ్,పెద్దయ్య, జి. చిరంజీవి, పార్వతీ ప్రసాద్,సిపిఐ నగర సహాయ కార్యదర్శి కృష్ణుడు, అనంతపురం రూరల్ మండల కార్యదర్శి నరేష్,బి.కె.ఎస్ మండల కార్యదర్శి బండి రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు హనుమంతు, మంజునాథ్, ఉమా మహేష్, చందు వంశీ తదితరులు పాల్గొన్నారు.